1

నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 04 అక్టోబర్ 2023 | www.navatelangana.com

ఐటిఐ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీకి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఫ్యాషన్ డిజైన్, టెక్నాలజీ ట్రేడ్ కు సంబంధించి పూర్తి తాత్కాలిక ప్రాతిపదికన గెస్ట్ ఫ్యాకల్టీ ఉద్యోగానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఐటిఐ ప్రిన్సిపల్ రాజేశ్వరరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల వయస్సు 21 ఏండ్ల నుంచి ఉండాలని, యూజీసీ నుంచి గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి ఫ్యాషన్ డిజైనింగ్/ టెక్నాలజీలో బ్యాచ్లర్ ఆఫ్ వోకేషనల్ డిగ్రీ (4 సంవత్సరాల) ఉండాలని, సంబంధిత ఫీల్డ్ లో ఒక సంవత్సరం అనుభవము కలిగి ఉండాలని తెలిపారు. లేదా (మూడు సంవత్సరాల) బ్యాచ్లర్ ఆఫ్ ఒకేషనల్ డిగ్రీతో పాటు రెండేండ్ల అనుభవం కలిగి ఉండాలని/ గుర్తింపు పొందిన ఎడ్యుకేషన్ బోర్డ్ నుండి ఫ్యాషన్ డిజైనింగ్/టెక్నాలజీ/ సిడిడిఎంలో మూడు సంవత్సరాల డిప్లమా కలిగివుండి సంబంధిత రంగంలో రెండు సంవత్సరాల అనుభవం ఉండాలన్నారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 9లోపు కళాశాల పని దినాల్లో పనివేళల సమయంలో దరఖాస్తులను నేరుగా సంగారెడ్డి ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9848935146 ఫోన్ నెంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల్లో దేశవ్యాప్తంగా నిరసన

నవతెలంగాణ-కంది



దేశవ్యాప్తంగా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల కార్పొరేషన్‌ను వ్యతిరేకిస్తూ 7డీపీఎస్‌యులు కాకుండా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డును పునరుద్ధరించాలని ఆల్ ఇండియా ఫెడరేషన్లు ఏఐడీఈఎఫ్, బీపీఎం ఎస్, సీడీఆర్‌ఏల పిలుపు మేరకు మంగళవారం బ్లాక్ డే గా పలు నిరసన కార్యక్రమాలు చపడుతున్నారు. అందులో భాగంగా ఆర్డినెన్సు ఫ్యాక్టరీ మెదక్‌లోని ఓఎఫ్ సిఈయు, ఓఎఫ్ఎం ఎస్, ఐఎన్‌డీ డబ్ల్యూ ఎఫ్, ఓఎఫ్ఆర్ ఈ యు, ఏఐఏఎన్జీవోఎస్‌లు అన్ని జేఏసీగా ఏర్పడి ఉద్యోగులందరూ బ్లాక్ బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న బోజన సమయంలో ఫౌండ్రి గేటు వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నిరసనలో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ మెదక్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జేసీఎం వన్ మెంబర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలంలో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ-పటాన్‌పల్లి

మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ నేడు(బుధవారం) పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేయనున్నట్టు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శివాజీరావు ఓ ప్రకటనలో తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు.

హాస్టల్ విద్యార్థి అనుమానాస్పద మృతి

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలోని బీసీ హాస్టల్‌లో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థి విష్ణు రాథోడ్(13) అనుమానాస్పదంగా మృతి చెందాడు. జహీరాబాద్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి విష్ణు రాథోడ్‌కు కడుపులో నొప్పితో పాటు వాంతులు, విరోచనాలు జరిగాయి. గ్రహించిన తోటి విద్యార్థులు హాస్టల్ వార్డెన్‌కు ఫిర్యాదు చేయడంతో వెంటనే స్థానిక కమ్యూనిటీ వైద్యశాలకు తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స నిర్వహించిన వైద్యులు వాంతులు నిలవకపోవడంతో జిల్లా కేంద్ర వైద్యశాల సంగారెడ్డికి తరలించారు. అక్కడి నుంచి విద్యార్థి తల్లిదండ్రులు తాము ప్రైవేటు వైద్యశాలలో చికిత్స నిర్వహిస్తామని హైదరాబాద్‌కు తరలించారు. హైదరాబాద్లోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ మంగళవారం 10 గంటలకు మృతి చెందాడు. మృతదేహాన్ని గాంధీ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సై తెలిపారు.



వినాయక ఊరేగింపులో మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-హత్నూర

మండల కేంద్రమైన హత్నూర గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక ఊరేగింపు ఉత్సవాల్లో నర్సాపూర్ మున్సిపల్ చైర్మెన్ మురళి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలను సుఖ సంతోషాలతో ఉంచాలని ఆయురారోగ్యాలతో ఉంచాలని బొజ్జ గణపయ్యను వేడుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వీరస్వామి గౌడ్, మాజీ సర్పంచ్ ఆకుల కిష్టయ్య, బీజేపీ నాయకులు అశోక్, నాయకుల సతీష్, ప్రవీణ్, ప్రశాంత్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



అంత్యక్రియలకు రూ.10 వేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని లక్ష్మీనగర్‌కు చెందిన మోను(18) అనే యువతి మనస్థాపంతో ఆత్మహత్య చేసుకుంది. వారిది నిరుపేద కుటుంబ కావడంతో.. అంత్యక్రియల కోసం బొల్లారం బీజేపీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనందకృష్ణారెడ్డి రూ.10వేల సాయాన్ని అందజేశారు. మృతురాలి కుటుంబానికి ధైర్యం చెప్పారు.



పేద కుటుంబాలకు ఎంపీపీ సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని పెద్దమ్మగూడెం గ్రామంలో గుర్రాల నరేష్, గుర్రాల యాదయ్యల మూగజీవాలు (లక్ష యాభై వేల విలువ గల) ఆకస్మాత్తుగా మృతి చెందాయి. సదరు కుటుంబాలకు జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ మంగళవారం ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులు ఉన్న ప్రతి కుటుంబం బర్లకు, గొర్లకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గొర్ల యాదయ్య యాదవ్, సాయికుమార్ యాదవ్, వెంకటేష్ గౌడ్, అశోక్, శివ యాదవ్, అనంతగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

నవతెలంగాణ-న్యాల్‌కల్



రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ఖాయమని జహీరాబాద్ నియోజకవర్గ చీఫ్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. 'వస్తున్న మీకోసం' కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 80శాతం అసెంబ్లీ స్థానాలు గెలిచి.. అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికా రంలో వస్తే అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు కొత్తపల్లి భాస్కర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ సిద్ధి లింగయ్య స్వామి, మెటల్ కుంట తిరుపతి రెడ్డి, రాములు సేటు రాఘవపూర్, విష్ణువర్ధన్‌రెడ్డి, జ్ఞానేశ్వర్ పాటిల్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులున్నారు.

గొర్రెలను ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు

నవతెలంగాణ-పటాన్‌పల్లి

గౌతాపూర్ గ్రామంలో గత ఆదివారం రోజున అర్ధరాత్రి సమయంలో ఒక పాకలోని 20 గొర్రెలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. ఈ మేరకు సోమవారమే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. ఈ విషయం మాత్రం మంగళవారం వెలుగులోకి వచ్చింది. గౌతాపూర్ గ్రామానికి చెందిన మాణిక్యయ్య గొర్రెలు, నాగులపల్లి గ్రామానికి చెందిన రామయ్య గొర్రెలు, మరొక గ్రామానికి చెందిన రాములుకు చెందిన గొర్రెలను బాటాయి కింద మాణిక్యయ్య మేపుతుండగా.. ఈ ముగ్గురికి సంబంధించిన 20 గొర్రెలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారు. రూ.3 లక్షలకు పైగా నష్టం జరిగిందని బాధితులు వాపోతున్నారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. రాత్రి వేళల్లో పోలీసుల గస్తీ కరువవడంతోనే ఈ మధ్యకాలంలో దొంగతనాల బెడద జోరుగా సాగుతుందని పలువురు వాపోతున్నారు.

.రైలు ప్రారంభోత్సవానికి తరలిన నాయకులు

నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట నుంచి సికింద్రాబాద్ వెళ్ళే రైలు ప్రారంభోత్సవానికి నంగునూరు మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పోటాపోటీగా మంగళవారం తరలివెళ్లారు. పార్టీ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులను తరలించారు. నంగునూరు మండలం నుంచి బీజేపీ నాయకులు సైతం తరలివచ్చారు.

పీసీసీ అంటే పేమెంట్ కలెక్షన్ సెంటర్

- లంచాలు తీసుకొని పబ్లికేషన్లు ఇచ్చారు
- కేసీఆర్ తిట్టడమే కాంగ్రెస్, బీజేపీల లక్ష్యం
- ప్రతిపక్షాలపై మంత్రి హరీశ్‌రావు విమర్శలు
- గజ్వేల్‌లో రూ 530.76 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం



నవతెలంగాణ-గజ్వేల్

పీసీసీ అంటేనే పేమెంట్ కలెక్షన్ సెంటర్‌గా మారిందని.. టికెట్లకు, అప్లికేషన్లకు లంచం తీసుకునే స్థాయికి కాంగ్రెస్ పార్టీ చేరిందని తెలంగాణ రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ రీజినల్ రింగ్‌రోడ్డుతో పాటు మాతా శిశు కేంద్రం, బస్టాండ్, అండర్ డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో కాంగ్రెస్ పై మంత్రి నిప్పులు కక్కారు. పీసీసీ కొత్త అధ్యక్షులు వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో పేమెంట్ కలెక్షన్ ఎక్కువైతున్నదని విమర్శించారు. పబ్లికేషన్‌ల పేరిట లంచాలు తీసుకునే స్థాయికి కాంగ్రెస్ చేరిందని ఇది స్వయంగా కాంగ్రెస్ నాయకులే గుర్తు చేశారరన్నారు. తెలంగాణను ఆగం చేసే పార్టీలు వెంట నడిస్తే మన బతుకులు ఆగమవుతాయన్నారు. బీజేపీ, కాంగ్రెస్‌లను పాతాళానికి తొక్కాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కేవలం కేసీఆర్‌ను తిట్టడానికే లక్ష్యం పెట్టుకున్నాయన్నారు. గజ్వేల్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కామారెడ్డి కన్నా ఒక్క ఓటు ఎక్కువ వచ్చినా.. గజ్వేల్‌లోనే ఉండటానికి తాను ప్రయత్నం చేస్తానన్నారు. లక్షకు పైగా మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ సొంత నియోజకవర్గం కావడంతో.. గజ్వేల్ ఒక ప్రయోగశాలగా మారిందన్నారు. గతుకుల గజ్వేల్‌ని బతుకుల గజ్వేల్ గా మార్చింది కేసీఆర్ మాత్రమే అన్నారు. గతంలో ప్రయివేటు ఆసుపత్రుల్లో 80శాతానికి పైగా ప్రసూతి అయితే.. ప్రభుత్వ ఆసుపత్రిలో కేవలం 20 శాతం మాత్రమే అయ్యేదని.. కానీ ప్రస్తుతం 90శాతానికి పైగా ప్రభుత్వ ఆసుపత్రిల్లోనే ప్రసూతులు జరుగుతున్నాయన్నారు. రైతులకు పత్తి మార్కెట్‌ను అందుబాటుకొని తీసుకొచ్చామన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు పరిశీలిస్తే కళ్ళు చెమ్మగిల్లుతున్నాయన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాల్టీలో రూ.140 కోట్లతో అండర్ డ్రైనేజీ పూర్తి చేసుకున్నామన్నారు. రూ.30 కోట్లతో మాతా శిశు కేంద్రాన్ని నిర్మించుకున్నమన్నారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక రైల్వే స్టేషన్‌లోకి రైలు వచ్చిందని.. కానీ ఈ విషయంలో బీజేపీ నాయకులు తామే తీసుకొచ్చామని జబ్బలు కొట్టుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే రైల్వే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజా శర్మ, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, గ్రంథాల సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాస్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మెన్ జకీర్, ఎంపీపీ అమరావతి, జెడ్పీటిసి మల్లేశం, బయ్యారం సర్పంచ్ మదూరు శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బెండ మధు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చంద్రమోహన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు సర్పంచులు ఎంపీపీలు పాల్గొన్నారు.

పంచాయతీ భవనాల ప్రారంభోత్సవం..

నవతెలంగాణ-వర్గల్, ములుగు





వర్గల్ మండలంలోని అవుసులోనిపల్లిలో, ములుగు మండల పరిధిలోని బహిలింపూర్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాలను మంత్రి హరీశ్‌రావు మంగళవారం ప్రారంభించారు. అనంతరం అవుసులోనిపల్లిలో పరిసర గ్రామాలకు చెందిన 50 మంది ముస్లిం మైనార్టీ నాయకులకు మంత్రి కండువా కప్పి.. బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. హరీశ్‌రావు బీఆర్ఎస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ. బీఆర్ఎస్ పార్టీ ముస్లింలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్గల్‌లో జడ్పీ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, జెడ్పీటీసీ బాలమల్లు యాదవ్, ఎంపీపీ జాలిగామ లత, స్థానిక సర్పంచ్ కరుణాకర్, ములుగులో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మెన్ ఒంటి రూపుతాపరెడ్డి, ఏఎంసీ చైర్మెన్ జహంగీర్, డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ఎంపీపీ లావణ్య అంజన్న గౌడ్, జెడ్పీటీసీ జయమ్మ, అర్జున్‌గౌడ్, సర్పంచ్ నేర్లపల్లి స్వాతి, మధుసూదన్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కుక్కల నరేష్ గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, ఎంపీటీసీ లింగారెడ్డి, ములుగు మండల యాదవ సంఘం అధ్యక్షులు ఐలేష్ యాదవ్, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటకు రైలు రావడం గొప్ప ఆనందంగా ఉంది : మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-కొండపాక

సిద్దిపేటకు రైలు రావడం ఆనందంగా ఉన్నదని మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం సిద్దిపేట నుంచి సికింద్రాబాద్‌కు రైలు ప్రారంభించి.. అదే రైల్లో దుద్దెడ వరకు మంత్రి ప్రయాణించారు. అనంతరం దుద్దెడలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి.. కొండపాక మండల కేంద్రంలో నిర్మించిన సమీకృత కార్యాలయ భవనాల సముదాయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఇక్కడి ప్రజల చిరకాల కోరిక నీళ్లు, రైలు, జిల్లా కేంద్రం ఏర్పాటు అని.. ఈ మూడు కోరికలను సీఎం కేసీఆర్ నిజం చేశారన్నారు. గోదావరి జలాలను తీసుకువచ్చి దశాబ్దాల కలగా ఉన్న రైలును ప్రజలకు కానుకగా అందించారన్నారు. కరువు ప్రాంతమైన సిద్దిపేట జిల్లా కోనసీమగా మార్చింది సీఎం కేసీఆర్ మాత్రమే అన్నారు. సిద్దిపేట లైన్‌తో పాటు అక్కన్నపేట మెదక్ రైల్వే లైన్‌ను సైతం సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషితో సాధించారన్నారు. సిద్దిపేట రైల్వే లైన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 2508 ఎకరాల భూసేకరణ జరిపిందన్నారు రూ.310 కోట్లను భూ సేకరణ కోసం రైతులకు చెల్లించిందన్నారు. విద్యుత్ స్తంభాలు, మిషన్ భగీరథ పైపులు, ఇతర ఆస్తుల నష్టాన్ని సైతం లెక్కచేయకుండా అన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించిందన్నారు. రైల్వే లైన్ నిర్మాణం కోసం రైల్వే శాఖకు రూ.330 కోట్లను రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించిందన్నారు. సిద్దిపేట రైల్వే లైన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.640 కోట్లను ఖర్చు చేసిందని చెప్పారు. కానీ నేడు సొమ్ము ఒకరిది సోకొకరిది అన్నట్టుగా.. బీజేపీ నాయకులు రైల్వే లైన్ ను తామే సాధించామని గొప్పలు చెప్పుకోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో



ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జెడ్పీటీసీ అనంతుల అశ్విని ప్రశాంత్, కొండపాక మండల ఎంపీపీ రాగల సుగుణ దుర్గయ్య, వైస్ ఎంపీపీ దేవి రవీందర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నూనె కుమార్, ఎంపీటీసీల పురం మండల అధ్యక్షులు చింతల సాయిబాబా, సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి మహదేవ్ గౌడ్, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ జీవితం అన్ని తరాలకు ఆదర్శనీయం



నవతెలంగాణ-అమీన్‌పూర్

జాతిపిత మహాత్మా గాంధీ జీవితం అన్ని తరాలకు ఆదర్శనీయమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని గ్రామ ముఖద్వారం వద్ద రూ.30 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ కాంస్య విగ్రహాన్ని సోమవారం సాయంత్రం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ఆవిష్క రించారు. అనంతరం పదో వార్డులో జీవిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో 28 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన యూత్ బిల్డింగ్, శ్యామ్ రాక్ అపార్ట్మెంట్స్‌లో నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. అమీన్ పూర్ మున్సిపాలిటీ ముఖద్వారంలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. నేటితరం యువత బాపూజీ ఆశయాలను సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాల్సిన గురుతర బాధ్యత ఉందన్నారు. శాంతి సంయమనం ద్వారా ఏదైనా సాధించవచ్చని నిరూపించిన గొప్ప స్ఫూర్తి ప్రదాత బాపూజీ అని కొనియాడారు. పటాన్‌చెరు నియోజకవర్గం వ్యాప్తంగా సొంత నిధులతో మహాత్మా గాంధీ విగ్రహాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పాండురంగారెడ్డి, కమిషనర్ జ్యోతిరెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రావును సన్మానించిన చింతా ప్రభాకర్

నవతెలంగాణ-సంగారెడ్డి



తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ గా నియమితులైన డా.రాజేశ్వర్‌రావును చింతా ప్రభాకర్ అధ్వర్యంలో సంగారెడ్డి నియోజకవర్గ పాస్టర్లు మంగళవారం ఘనంగా సన్మా నించారు. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ మాట్లాడుతూ.. మంచిని పెంచుదాం.. ఎన్నికల్లో కూడా మంచిని గెలిపిద్దామన్నారు. సన్మాన సభ ఏర్పాటు చేసిన చింతా ప్రభాకర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అందరూ సుభిక్షంగా ఉండాలని తపన పడుతున్న వ్యక్తి అని అన్నారు. తన ఆరోగ్యం బాగులేదని అయ్యగార్లు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారన్నారు. సీఎం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ప్రకటించారు. సదాశివపేటలో 5 ఏకరు, సంగారెడ్డిలో 6 ఎకరాలతో స్మశాన వాటిక, కమ్యూనిటీ భవనానికి పూర్తి సపకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీహరి, విజయేందర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రభుదాస్, ప్రవీణ్ కుమార్, వివిధ చర్చిల పాస్టర్లు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల పెంచిన వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన మూడువేల వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. సిద్దిపేట ఎంఈఓ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఎంఈఓ కార్యాలయానికి వచ్చిన డీఈవోకు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు వెయ్యి రూపాయల వేతనం నుండి మరో రెండు వేల అదనంగా కలుపుతూ మొత్తం రూ.3000 జులైలో పెంచినట్టు జీవో తీసుకొచ్చి ందన్నారు. కానీ నేటికీ ఆ జీవో అమల్లోకి రాకపోవడంతో జులై మాసం నుంచి ఇప్పటివరకు పెంచిన వేతనాలు ఇవ్వలేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం మెనూ చార్జీలు పెంచాలని రాష్ట్ర బడ్జెట్లో అదనంగా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. గుడ్లకి అదనంగా బడ్జెట్ కేటాయించాలన్నారు. రెండు జతల కాటన్ యూనిఫామ్ ఇవ్వాలని అన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. వంట చేయడానికి వంట షెడ్లు, వంట పాత్రలు కొత్తవి కొనుగోలు చేసి ఇవ్వాలన్నారు. తదితర డిమాండ్లు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తావన్నారు.కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయక రాలు రాజమణి, కనకలక్ష్మి, ఎల్లవ్వ, పద్మ, రాజవ్వ పాల్గొన్నారు.

అగర్వాల్ పరిశ్రమలో సీఐటీయూ ఘన విజయం

- ఇది ఖచ్చితంగా కార్మికుల గెలుపే..
- కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తాం
- సీఐటీయూ రాష్ట్ర కమిటీసభ్యులు పాండురంగారెడ్డి

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలోని అగర్వాల్ రబ్బర్ పరిశ్రమ లో మంగళవారం జరిగిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూ ఘనవిజయం సాధించింది. పరిశ్రమలో మొత్తం 127 ఓట్లకు గాను సీఐటీయూకు 63 ఓట్లు, బీఆర్ఎస్కేవికి 61 ఓట్లు రాగా ముగ్గురు ఓటర్లు గైర్హాజరయ్యారు. బీఆర్ఎస్కేవీ నుంచి పోటీ చేసిన మాజీ కార్మిక శాఖ మంత్రి పెద్దిరెడ్డిపై సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం రెండు ఓట్లతో ఘనవిజయం సాధించారు. ఈ సందర్భంగా పరిశ్రమ ముందు సంబురాలు మిన్నంటాయి. కార్మికులు బాణసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. సీఐటీయూను గెలిపించిన కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు. సీఐటీయూ విజయం కార్మికుల విజయంగా ఆయన అభివర్ణించారు. గేట్ మీటింగ్ సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం సీఐటీయూ సంఘం అని అన్నారు. రాష్ట్ర ంలో, జిల్లాలో అనేక పరిశ్రమల్లో కార్మికులకు మెరుగైన అగ్రిమెంట్లు, ఉద్యోగ భద్రత, సంక్షేమం కోసం పని చేస్తున్న సంఘం సీఐటీయూ అన్నారు. కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వంతో, యాజమాన్యాలతో పోరాడి కార్మికులకు కార్మిక కుటుంబాలకు కాపాడుకునేందుకు కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నర్సింహ్మారెడ్డి, శ్రీనివాస్, రామకృష్ణ, నారాయణ, నర్సింహులు, సత్యనా రాయణ, మల్లికార్జున్, వివిధ పరిశ్రమల నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి అజయ్ మిశ్రాను బర్తరఫ్ చేయాలి







నవతెలంగాణ-సంగారెడ్డి, సదాశివపేట, కొమురవెల్లి

లకీంపూర్ ఖేరిలో రైతులను చంపిన అజయ్ మిశ్రాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఏఐకేఎస్, సీఐటీయూ, ఏఐఏడబ్ల్యూయూ జిల్లా కమిటీల అధ్వర్యంలో సుందరయ్య భవన్ నుంచి ఐబి వరకు మంగళవారం నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ నిరసన ర్యాలీకి ముఖ్యఅతిథిగా జంగారెడ్డి హాజరై మాట్లాడారు. సంయుక్త కిసాన్ మోర్చా-కార్మిక సంఘాలు జాతీయస్థాయిలో ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. కాగా లఖీంపూర్ కేరిలో నలుగురు రైతులు , ఒక విలేకరి మృతుకి కారణమైన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రాను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు నిరసన తెలుపుతుండగా.. వారిని వాహనాలతో తొక్కించి అజయ్ కుమార్ మిశ్రా, ఆయన కుమారుడు ఆశీస్ మిశ్రాలు కిరాతకంగా చంపేశారన్నారు. కాబట్టి వారిద్దరినీ కఠినంగా శిక్షించాలన్నారు. అలాగే రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. ఉద్యోగ భద్రత, సామాజిక సేవల కోసం ప్రయివేటు కరణను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో 200 రోజులు పని కల్పించి.. రోజుకు రూ.600 రూపాయల వేతనం ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం కొనసాగిస్తున్న రుణమాఫీ పూర్తి స్థాయిలో త్వరితగతిన చేయాలని, కౌలు రైతులను గుర్తించి రుణ అర్హత కార్డులు ఇవ్వాలన్నారు. ఈ నిరసన ర్యాలీలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం, జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి యాదవరెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజయ్య, ఉపాధ్యక్షులు జయరాజు, బి నరసింహారెడ్డి, ఎన్ శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కొమురవెల్లి చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపడగ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మద్దతు ధర చట్టాన్ని పార్లమెంట్లో తీసుకు వస్తామని రాతపూర్వక హామీ ఇచ్చి ఏడాది ఆరు నెలలు కావస్తున్నా.. ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. కాగా రైతు ఉద్యమం సందర్భంగా రైతు నాయకులపై పెట్టిన అక్రమ కేసులను రద్దుచేయాలని, రైతుల చావులకు కారణమైన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రాను కేంద్ర కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, రామ్‌సాగర్ సర్పంచ్ తాడు రవీందర్, అయినాపూర్ సర్పంచ్ చెరుకు రమణారెడ్డిలు కూడా ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకలు తాడూరు మల్లేశం, సార్ల యాదయ్య, మేకల కృపాకర్, తాడూరు నరేష్, రాజు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేటలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.విష్ణు వర్ధన్‌రెడ్డి, సీపీఐ పట్టణ కార్యదర్శి పీ.వినోద. సంయుక్తంగా మాట్లాడుతూ.. నిరసన చేస్తున్న రైతులను మంత్రి అజయ్ మిశ్రా తన వాహనంతో తొక్కించి చంపించారని ఆరోపించారు. కాబట్టి ఆయన్ను మంత్రివర్గం నుంచి తొలగించి కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఎండి సాధి అలీ, ఎండి యాకుబ్ ఆలి, రాజన్న, శివకుమార్, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.



ముగిసిన ఉర్సు ఉత్సవాలు

నవతెలంగాణ-జహీరాబాద్

గత రెండ్రోజులుగా జహీరాబాద్ మండలంలోని శఖాపూర్ గ్రామంలో జరిగిన షేక్ షాబుద్దీన్ తుర్కీ 673వ జాతర ఉత్సవాలు సోమవారం రాత్రి తో ముగిసాయి. కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణకు చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ మొక్కులను చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో వాహనాలు రావడంతో శకాపూర్ గ్రామం రహదారులన్నీ ట్రాఫిక్ జామ్ తో స్తంభించిపోయాయి. అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించి.. గ్రామానికి వెళ్లే రోడ్డులు మరమ్మతులు చేయలేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. లక్షల జనాభా వచ్చినప్పుడు కనీసం హెల్త్ క్యాంపుల కూడా ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు నానాఅవస్థలు పడ్డారు. విదేశాల్లో పేరుగాంచిన ఖవాలి గాయకులు తమ గానాలతో ప్రజలను అలరించగా, వీరి కార్యక్రమాన్ని వీక్షించడానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు.

జాతరకు హాజరైన వివిధ పార్టీల నాయకులు..

ఎస్సీ కమిషన్ చైర్మన్ వై నరోత్తం, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, తమ అనుచరులతో భాజా భజంత్రిల తో మొక్కులను చెల్లించుకున్నారు. వీరితో పాటు వివిధ రాష్ట్రాల కు చెందిన ఎమ్మెల్యేలు మాజీ మంత్రులు పాల్గొన్నారు. ట్రాఫి క్ జామ్‌తో ప్రజలు ఇబ్బందుల పడుతుంటే.. బందో బస్తు నిర్వహించాల్సిన పోలీసు సిబ్బంది సెల్ఫీలు, గానా కచేరి కళాకారుల ఫోటోలను తీయడం చర్చనీయాంశంగా మారింది.

పటాన్‌చెరులో త్వరలో గద్దర్ విగ్రహావిష్కరణ



నవతెలంగాణ-పటాన్‌చెరు

తొలి, మలి దశ తెలంగాణ పోరాటాల్లో కీలక భూమిక పోషించడంతో పాటు తన పాటలతో తెలంగాణ జాతిని ఏకం చేసిన మహెూన్నత వ్యక్తి, ప్రజా యుద్ధనౌక గద్దర్ 11 అడుగుల కాంస్య విగ్రహాన్ని పటాన్‌చెరులో త్వరలోనే ఆవిష్కరించనున్నట్టు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ జాతికి గద్దర్ చేసిన సేవలను, ఆశయాలను భవిష్యత్ తరాలకు అందించాలన్న సమున్నత లక్ష్యంతో తన సొంత నిధులతో పట్టణంలోని జాతీయ రహదారి పక్కన ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణ ప్రాంగణం ఆవరణలో గద్దర్ కాంస్య విగ్రహాన్ని ఎమ్మెల్యే ఏర్పాటు చేయబోతున్నారు. ఇప్పటికే 6 ఫీట్ల గద్దె నిర్మాణంతోపాటు 11 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణకు సిద్ధమైంది. త్వరలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.

అన్ని రంగాల్లో తెలంగాణ అభివృద్ధి



నవతెలంగాణ-సదాశివపేట

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని రాష్ట్ర హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. సదాశివపేటలోని నాలుగో వార్డులో కౌన్సిలర్ నస్రిన్ నసీర్ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఇప్పటికే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని.. మున్ముందు మరింత అభివృద్ధి చెందాలన్నా.. అది కేవలం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. అనంతరం వచ్చే ఎన్నికల్లో చింతా ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వార్డు ప్రజలు తీర్మానం చేశారు. తదనంతరం వార్డుల్లోని హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చౌదరి ప్రకాష్, కోఆప్షన్ సభ్యులు కళింపటేల్, బీఆర్ఎస్ నాయకులు ముబిన్, సమీ, డప్పు నర్సింలు, కామెల్, కరీం, జబ్బర్, షఫీ, వాజిద్, రహీం, మహబూబ్, చంద్రసేన్, మల్లేశం, రియాజ్, నాలుగవ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



రూ.12.25 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని 13 గ్రామ పంచాయతీ పరిధిలో రూ.12 కోట్ల 25 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మండల ప్రజా ప్రతినిధులతో కలిసి మంగళవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో గ్రామాలను అంచలంచెలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. అందరి సహకారంతో గుమ్మడిదల మండలాన్ని జిల్లాలోనే ఆదర్శంగా నిలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, ఎంపీపీ ఉపాధ్యక్షురాలు నక్క మంజుల వెంకటేష్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, సుంచు రేణుక స్వామి, ఆంజనేయులు, దోమడుగు శంకర్, కంచర్ల శ్రీనివాస్, చిమ్ముల నరసింహారెడ్డి, గడ్డం హనుమంత్ రెడ్డి, ఆలేటి నవీన శ్రీనివాస్ రెడ్డి, పొన్నబోయిన మమత వేణు,అభిశెట్టి రాజశేఖర్, మేడిపల్లి మురళి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు..

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన 20 మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో చింతల రమణారెడ్డి, పెరుగు నాగరాజు, పెరుగు శేఖర్, రామగల ఎల్లం, జోగు వీరయ్య తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు హుస్సేన్, గ్రామ సర్పంచ్ చిమ్ముల దీప నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ పెరుగు స్వరూప లక్ష్మణ్, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టుకు భేల్ భవన్స్ విద్యార్థులు

నవతెలంగాణ-రామచంద్రాపురం





ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ జట్టుకు రామచంద్రాపురంలోని భేల్ టౌన్షిప్‌లో గల భారతీయ విద్యా భవన్స్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ పోటీల్లో భారతీయ విద్యాభవన్స్ పబ్లిక్ స్కూల్ కు చెందిన విద్యార్థులు గర్ల్స్ అండ ర్ 17 విభాగంలో గగన, బాయ్స్ అండర్ 14 విభాగంలో శ్రీకేష్ రెడ్డిలు ఎంపికయ్యారు. ఉమ్మడి జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపికైనందుకు గాను స్కూల్ యాజమాన్యం, కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందనలు తెలిపారు. సుమారు 200 మంది విద్యార్థులు పోటీలో పాల్గొనగా గగన, శ్రీకేష్ రెడ్డి ప్రతిభ చూపి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా జట్టు తరపున వారు పాల్గొంటారు.



నోటికి నల్ల రిబ్బన్‌లు ధరించి నిరసన

నవతెలంగాణ-సంగారెడ్డి

స్వీపర్స్, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం నోటికి నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బోయిని ప్రసాద్ మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. గత 11 రోజులుగా కార్మికులు ధర్నా చేస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరపకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి బోయిని లక్ష్మి, నాయకులు ఈశ్వరమ్మ, గోపాల్, ఇంద్రమ్మ, సంగీత, మల్లమ్మ, లక్ష్మి, మరియమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



అసైన్డ్ రైతులకు క్రాప్‌లోన్‌లు ఇవ్వండి

నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సెయింట్ భూమి రైతులకు క్రాప్‌లోన్ ఇవ్వాలని పటాన్‌చెరు కో-ఆపరేటివ్ బ్యాంకు మేనేజర్‌కు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు వడ్డే కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేకంగా రైతులు ఓ మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఏండ్ల తరబడి సాగు చేసుకుంటున్న క్రాప్‌లోన్‌లు ఎందుకు ఇవ్వడం లేదంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. క్రాప్‌లోన్‌లు రాక రుణమాఫీ లేక రైతులు పడే గోస ప్రభుత్వాలు పట్టించుకోకపోతే రైతుల పరిస్థితి ఏమిటి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. లావని పట్టాదారులకు రుణాలు ఇవ్వకపోతే పటాన్చెరు నియోజకవర్గంలో లక్ష మందితో కలిసి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ, అండూర్ విలేజ్ ప్రెసిడెంట్ పర్వతాలు, కొడకంచి అధ్యక్షులు నాగరాజు, దాదిగూడెం విలేజ్ ప్రెసిడెంట్ నర్సింగరావు, బండమీది శ్రీనివాస్, కృష్ణ, సత్యనారాయణ, రాయిని శ్రీనివాస్, శామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రమంతటా మంత్రులను అడ్డుకుంటాం..

- ఆశాల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం ఉధృతం
- ప్రగతి భవన్‌ముట్టడికి సైతం సిద్ధం..
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య
- ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేత..











నవతెలంగాణ-సంగారెడ్డి

ఆశాకార్మికుల సమస్యలు పరిష్కరించేంత వరకు రాష్ట్రవ్యాప్తంగా మంత్రులను అడ్డుకుంటామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రగతి భవన్ ముట్టడికి సైతం సిద్ధమైనట్టు స్పష్టం చేశారు. సంగారెడ్డిలోని సుందరయ్య భవన్ వద్ద ఆశా కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. అనంతరం సుందరయ్య భవన్ నుంచి ఐబీ వరకు భారీ ర్యాలీ నిర్వహించి.. ఎమ్మెల్యే జగ్గారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. గత తొమ్మిది రోజులుగా ఆశా వర్కర్లు సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. అన్నిటిలో ఆదర్శంగా ఉంటున్నామని, ముందున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం.. మరి ఆశాల సమస్యలు ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించారు. ఆశా కార్మికులను ప్రగతి భవానికి పిలుచుకొని సీఎం కేసీఆర్ అనేక హామీలు ఇచ్చారని.. కానీ నేటికీ వాటిని అమలు చేయక పోవడం సిగ్గుచేటన్నారు. ఆశా కార్మికుల కృషి ఫలితంగానే రాష్ట్రానికి అనేక అవార్డులు వచ్చాయని గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి రూ.18000 ఫిక్స్‌డ్ వేతనంతో పాటు.. ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. లేని యెడల సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు యాదగిరి, బాబురావులు మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తలందరూ ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ నాయకులు వీరమని, శారద, జ్యోతి, ప్రమీల, సునీత, సుజాత, రాధిక, విరమణి, భూలక్ష్మి, భువనేశ్వరి, రజిత,సుజాత, మల్లీశ్వరి, సునీతపాల్గొన్నారు.

జోగిపేట : స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు మంగళవారం విన తిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ అందోల్ నియోజకర్గ కార్యదర్శి డి.విద్యాసాగర్ మాట్లాడుతూ.. గత 20 ఏండ్ల నుంచి ఆశా వర్కర్లు పనిచేస్తున్న కనీసం, ఈఎస్ఐ పిఎఫ్ ప్రమాద బీమా కనీస వేతనం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్త చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి, వట్టిపల్లి, జోగిపేట, పుల్కల్, అల్లాదుర్గం, మండలాలకు చెందిన ఆశా వర్కర్లు, ఆశా యూనియన్ నాయకులు, జిల్లా కారదర్శి యశోద, జిల్లా సహాయ కార్యదర్శి సంగీత, మరియమ్మ గంగమ్మని, సంతోష, పరంజ్యోతి నందిని లావణ్య తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : ఆర్డీఓ కార్యాలయం ఎదుట తొమ్మిదో రోజు ఆశా వర్కర్ల సమ్మెలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు పాల్గొని మాట్లాడారు. కొన్నేండ్లుగా ఆశా వర్కర్లు పనిచేస్తున్నా.. వారికి కనీస వేతనం ఇవ్వక పోవడం సరికాదన్నారు. వారికి రూ.18,000 ఫిక్స్‌డ్ వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేసేవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు చిరంజీవి, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షు లు వరలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు గంగా ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : తొమ్మిదో రోజు సమ్మెలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆశా వర్కర్లు ముట్టడించారు. ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో ఆఫీస్‌లో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా ఆశా వర్కర్లు సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని.. లేని యెడల ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు శశిరేఖ, శశికళ, అన్నమ్మ, కవిత, లక్ష్మి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : నిరవధిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో ఆశా వర్కర్లు బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పిఎఫ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో సహా అన్ని వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంజమ్మ, రాణి, మరియా, జ్యోతి, యాదమ్మ, పుణ్యమ్మ, నాగమణి, విజయలక్ష్మి, లావణ్య, సునీత, సుహాసిని, నస్రిన్ బేగం, సరిత, మంజుల, గంగమ్మ, నవనీత, శిరీష, మంజుల, ఇంద్రాణి, ఇర్ఫాన తదితరులు పాల్గొన్నారు

రేపటిలోగా కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ పూర్తి చేయాలి

- ఈనెల 6న సీఎం అల్పాహారం ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలి
- రెండు రోజుల్లోగా బతుకమ్మ చీరల పంపిణీ పూర్తి కావాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలోని తెలంగాణ క్రీడా ప్రాంగణాలన్నింటికీ రేపటి(గురువారం)లోగా కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఆయా శాఖల అధికారులతో బిసి, మైనార్టీ బంధు, గృహలక్ష్మి మంజూరి ఉత్తర్వులు, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు, బతుకమ్మ చీరల పంపిణీ, సీఎం అల్పాహారం ప్రారంభానికి ఏర్పాట్లు, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్బం గా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు వచ్చాయని, అట్టి కిట్లను జిల్లాలో గల (గ్రామీణ 743ం135 పట్టణ) 878 తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు ఈనెల 5వ తేదీలోగా పంపిణీ చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రతి బతుకమ్మ పండుగకు అందజేస్తున్న బతుకమ్మ చీరలు జిల్లాలోని అన్ని మండలాలకు చేరుకున్నాయని, బతుకమ్మ చీరల పంపిణీ రెండ్రోజుల్లోగా పూర్తిచేయాలని ఎంపీడీవోలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీ డిపిఓ, బతుకమ్మ చీరల పంపిణీని డీఆర్‌డీఓ పర్యవేక్షించాలని సూచించారు. ఈనెల 6న జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సీఎం అల్పాహారం పథకాన్ని ప్రారంభించడానికి ప్రతీ నియోజకవర్గంలోని మున్సిపాల్టీ పరిధిలో ఒక పాఠశాలను గుర్తించి, స్థానిక శాసనసభ్యుల సమన్వయంతో ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. బీసీ కులవృత్తులకు ఆర్థిక సాయానికి డబ్బులు అందుబాటులో ఉన్నాయని, అన్ని నియోజకవర్గాల్లో బీసీ కులవృత్తులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం ఈనెల 6లోగా అందించడం పూర్తి కావాలన్నారు. గృహలక్ష్మి మంజూరు ఉత్తర్వులను లబ్ధిదారులకు ఈనెల 6లోపు పంపిణీ చేసేలా ఆయా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా లక్ష్యం మేరకు నర్సరీల ఎస్టిమేట్ జనరేట్ చేసి, రెండు రోజులలోగా పరిపాలన ఉత్తర్వులు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీలో లేబర్ మొబ లైజేషన్ కనీసం 50 మంది ఉండాలని, పనులు షల్ఫ్ లో ఉండేలా చూసుకోవాలని ఎంపీడీవోలకు సూచించారు. గ్రామ పంచాయతీల్లో విద్యుత్ చార్జీల బిల్లులు, పెండింగ్ లేకుండా క్లియర్ చేసేలా చొరవ చూపాలని ఎంపీడీవోలు, ఎంపీఓలకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీఆర్‌డీఓ శ్రీనివాసరావు, డీపీఓ సురేష్ మోహన్, జిల్లా యువజన క్రీడల అధికారి రామచందర్‌రావు, సంబంధిత శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీలకు అన్నదానం..

నవతెలంగాణ-జోగిపేట

అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తమ డిమాండ్‌ల సాధన కోసం అర్ధాకలితో అలమటిస్తూ గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న విషయం విధితమే. అయితే వారికి జోగిపేట మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు మద్దతు తెలిపి.. మంగళవారం అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా వారు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాల న్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్, అంగన్‌వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు ఇందిర, నాయకురాలు అరుణ, షేకమ్మ, సావిత్రి, ఈశ్వరమ్మ, అయ్యప్ప పార్వతి, హిమబిందు, స్వప్న, సుజాత, అనసూయ, లలితమ్మ, పలువురు పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం కృషి



నవతెలంగాణ-మునిపల్లి

గ్రామాలభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. మండలంలోని ఇబ్రహీంపూర్, అల్లాపూర్, ఖమ్మంపల్లి, బొడిషెట్‌పల్లి, లింగంపల్లి, మొద్దుంపల్లి, తాటిపల్లి గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. పల్లెల రూపురేఖలు మారాయన్నారు. హైదలాపూర్ అతి చిన్న గ్రామపంచాయతీ అయినప్పటికీ రూ.80 లక్షలు మంజూరు చేసామంటే ప్రభుత్వం గొప్పతనం అర్థం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా హైదలాపూర్ సర్పంచ్‌ను స్టేజి వద్దకు పిలిచి.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక గ్రామాభివృద్ధికి ఎన్ని లక్షలు మంజూరు చేసిందో అందరి ముందు వివరింపజేశారు. గొర్రె గట్టులో గతంలో సీసీరోడ్డు లేదని.. తాము అధికారంలోకి రాగానే లక్షలాది రూపాయలు నిధులను మంజూరు చేసి ఆ గ్రామ రూపురేఖలు మార్చేసామన్నారు. ఎన్నికలవేళ మొసలి కన్నీరు కారుస్తూ ఒక్క అవకాశం ఇవ్వాలనే నాయకులకు గుణపాఠం చెప్పాలని బాబు మోహన్, దామోదర్ రాజనర్సింహ ఉద్దేశించి పరోక్షంగా విమర్శించారు. అనంతరం ఖమ్మంపల్లిలో ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఇళ్ల పట్టాలు పొందిన అర్హులందరికీ గృహ లక్ష్మి పథకం కింద ఇండ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మండలంలోని తక్కడపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీని వీడి బారాస లో చేరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు శైలజ, జెడ్పిటిసి సభ్యురాలు మీనాక్షి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఖంరోద్దీన్ తెరాస నాయకులు సాయికుమార్,విజయ్ కుమార్, శశికుమార్, ఆనంద్, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు..

మండలంలోని భూసారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే సమక్షంలో చేరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్వప్న శశి కుమార్, బీఆర్ఎస్ నాయకులు సాయికుమార్, విజయ్ కుమార్, శశికుమార్, ఆనంద్, పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు రూ.26 వేల వేతనమివ్వాలి





నవతెలంగాణ-సదాశివపేట

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) అనుబంధం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని.. మున్సిపల్ ఎన్ఎమ్ఆర్, ఫిక్సడ్ ఫే, కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను, కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సదాశివపేట మున్సిపాల్టీ నుంచి చేపట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జెండా ఊపి ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నదన్నారు. అనేక ఏండ్ల నుంచి పని చేస్తున్న కార్మికులను ఎందుకు పర్మినెంట్ చేయడం లేదని ప్రశ్నించారు. ధనిక రాష్ట్రమని చెబుతున్న సీఎం కేసీఆరర్.. వెంటనే మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలన్నారు. వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.10 లక్షలు ఇవ్వాలన్నారు. కార్మికులు ప్రమాదంలో మరణిస్తే రూ.25 లక్షల ఇన్సూరెన్స్, దహన సంస్కారాలకు రూ.30,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు చౌదరి మనీష్, నగేష్, రవికుమార్, నరసింహులు, రాజు, పాపయ్య, కిషోర్, బాలరాజు, శ్రీను, రుక్కమ్మ అమృతమ్మ, లక్ష్మి, మమత తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మున్సిపాల్టీల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఈనెల 8 నుంచి సమ్మె నిర్వహించనున్నట్టు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ తెలిపారు. మంగళవారం ఈ విషయమై స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సమ్మె నోటీసులు ఇచ్చామన్నారు. ప్రభుత్వానికి 14 రోజుల ముందు సమ్మె నోటీసు ఇచ్చినా స్పందించకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని.. తక్షణమే యూనియన్స్‌తో చర్చలు జరిపి సమ్మె జగకుండా కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. సమ్మెకు సంబంధించిన నోటీసు మున్సిపల్ కార్యాలయంలో అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ యూనియన్ కార్యదర్శి కామయ్య నాయకులు తుకారాం, దేవిదాస్, మాణిక్ పాల్గొన్నారు.

5 శాతం ఐఆర్‌ను ఖండిస్తూ నిరసన







నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు పే రివిజన్ కమిషన్ వేయడాన్ని స్వాగతిస్తున్నామని.. అయితే 5 శాతం ఐఆర్ నిర్ణయాన్ని మాత్రం ఉపాధ్యాయ సంఘాలు ఖండిస్తున్నాయి. ఈ మేరకు మంగళవారం సంగారెడ్డిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఐఆర్ నిర్ణయం చేయడం సమంజసం కాదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి కనీసం 15 శాతం ఐఆర్‌ను శాస్త్రబ ద్ధంగా ఇవాల్సి ఉన్నప్పటికీ.. 5 శాతం నిర్ణయించడం శోచనీ యమన్నారు. వెంటనే ఉపాధ్యాయ సంఘాలను చర్చలకు ఆహ్వానించి కనీస ఐఆర్‌ను ప్రకటించాలన్నారు. ఈ కార్యక్ర మంలో టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి మండల కార్యదర్శిలు సూర్యనారాయణ శర్మ, బి.కమలాకర్‌రావు, నాయకులు షకీల్ అహ్మద్, ప్రధానోపాధ్యాయులు శోభారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : ఐఆర్‌ను 5 శాతంగా నిర్ణయించడం పట్ల మండలంలోని పోతుల బొగుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యార్థుల సంఖ్య కనుగుణంగా ఉపాధ్యాయ సిబ్బందిని నియమించకుండా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులతోనే సర్దుబాటు చేస్తూ.. ఉపాధ్యాయులపై ఒత్తిడి పెంచడం సరికాదన్నారు. కార్యక్రమంలో ప్రభు, ఉపాధ్యాయ సిబ్బందిపాల్గొన్నారు.

హత్నూర : 5 శాతం మధ్యంతర భృతిని ఖండిస్తూ మండలంలోని వివిధ పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి పి. శ్రీనివాసరావు, మండలాధ్యక్ష, కార్యదర్శులు రామరాజు, భీమ్రావు, నాయకులు అరుణ శ్రీ, లీలా కుమారి, శివశంకర్, రాజు, నరసింహులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తంగడపల్లి, పొట్టిపల్లిలో కేవీపీఎస్ జెండావిష్కరణ



నవతెలంగాణ-సదాశివపేట

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) 25వ ఆవిర్భావ దినోత్సవాలను వారం రోజుల పాటు నిర్వహించాలనే ఆ సంఘం రాష్ట్ర కమిటీ నిర్ణయంతో.. మంగళవారం తంగడపల్లి, పొట్టిపల్లి గ్రామాల్లో కేవీపీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ మాట్లాడుతూ.. 1998 అక్టోబర్ 2న కేవీపీఎస్ ఏర్పడిందని.. నాటి నుంచి ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన కోసం నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే వంటి మహనీయుల ఆశయల సాధన కోసం పాటు పడుతున్నదన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితుల హక్కులు, సంక్షేమం, రిజర్వేషన్లు, రాజ్యాంగంపై దాడులు చేస్తున్నదన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నదన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేసి మనువాదాన్ని అమలుకు పూనుకున్నదన్నారు. దళితుల హక్కులు, సంక్షేమం కోసం విశాల ఐక్య ఉద్యమాలు తప్పా.. మరో మార్గం లేదన్నారు. అందుకు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండలాధ్యక్షులు తలారి మల్లేశం, కేవీపీఎస్ నాయకులు శ్రీనివాస్, సురేష్,బాలరాజు, అశ్వక్, లక్ష్మణ్, నగేష్, శ్రీకాంత్,నరేష్, ఆనంద్, అనిల్, సంగయ్య, లక్ష్మయ్య, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రసాయన వ్యర్థాల పారబోత



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

సోమవారం రాత్రి సుమారు 8:00 ప్రాంతంలో ఓ టాటా ఏసీ వాహనంలో వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు.. మూటలు కట్టిన రసాయన వ్యర్థాలను ఆసానికుంట అలుగు కాలువలో పారబోశారు. వెంటనే గమనించిన స్థానికులు కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదు చేశారు. వారు వెంటనే స్పందించి నమూనాలను సేకరించారు. కాగా ఉన్నతాధికారులకు నివేదించి తగు చర్యలు తీసుకుంటామని పీసీబీ ఎనలిస్టు దుర్గేశ్ తెలిపారు.

తోటి కార్మికురాలికి ఆర్థిక సాయం అందజేసిన కార్మికులు

- గోదల వెంకటేష్ కుటుంబానికి ఆర్థిక సాయం

8నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తమతోపాటు పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న సరిత భర్త మృతి చెందడంతో తోటి కార్మికులు వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. కుటుంబ పెద్దదిక్కు మరణించడంతో వారంతా తోటి కార్మికురాలికి ఆర్థిక సహాయం అందజేసి ఓదార్చారు. తూప్రాన్ మండలంలోని ఇమాంపూర్ గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికురాలు సరిత భర్త గోదల వెంకటేష్ ఆదివారం ఘనపూర్ క్రిషర్ దగ్గర గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబంలో పెద్ద దిక్కు కోల్పోవడంతో పుట్టెడు దుఃఖంలో ఉన్న గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికురాలు సరితకు తూప్రాన్ మండలంలో ఉన్న 14 గ్రామపంచాయతీ కార్మికులు తన వంతు ఆర్థిక సాయంగా రూ.5000లను సోమవారం గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మహేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ ఉపాధ్యక్షులు శేఖర్ కార్యదర్శి వెంకటేష్ సహాయ కార్యదర్శి రాజు కార్యవర్గ సభ్యులు స్వామి మల్లమ్మ కిష్టయ్య పోచయ్య నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డ్ అందుకున్న సర్వేయర్ ప్రసాద్

- అవార్డుతో మరింత సేవ చేస్తా: చిలిపిచేడ్ మండల సర్వేర్ రవి ప్రసాద్



నవతెలంగాణ-చిలిపిచేడ్ : గత 16 సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి సామాజిక సేవకుడు, డాక్టర్ గంటం బొట్ల రవి ప్రసాద్‌కు మంగళవారం స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో, స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వతా పరిషత్ హాల్ గౌరవ అవార్డ్‌ను అందజేశారు. స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్, చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా అందించారు, డాక్టర్ రవి ప్రసాద్ మాట్లాడుతూ వివిధ సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తాను చేసిన సేవను గుర్తించి లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఈ గౌరవ అవార్డు సిఫార్సు చేయడం జరిగిందని డాక్టర్ గంటం బొట్ల రవి ప్రసాద్ అన్నారు. స్ఫూర్తి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. చేసిన కృషికి ఫలితం దక్కిందన్నారు. తన జీవితం సేవకు అంకితం చేస్తానని, తనపై మరింత భారం పెరిగిందని ఆయన తెలిపారు. ఈ అవార్డుకు సహకరించిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని ధన్యవాదాలు తెలిపారు.

గిరిజన తాండాలకు సొంత డబ్బులతో మట్టి రోడ్డు



నవతెలంగాణ-కౌడిపల్లి

గిరిజన తండాలకు కొంతమంది యువత సొంత డబ్బులతో మట్టి రోడ్లు నిర్మించుకుంటున్నారు. మంగళవారం కౌడిపల్లి మండల పరిధిలోని కొట్టాల గ్రామపంచాయతీ పరిధిలోని లింగంపల్లి నుంచి సోమ్లా తాండ, టక్యా తాండ, భక్షతాండ, ముడేరు తాండ, దాదాపు రెండు కిలోమీటర్ల వరకు గత ఐదు సంవత్సరాల క్రితం కంకర రోడ్డు వేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ రోడ్డు కాస్త పెద్ద పెద్ద గుంతలు పడడంతో గర్భిణీ స్త్రీలను ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు 108 కూడా రావడం లేదని తాండావాసులు తెలిపారు. ఈ సమస్యను తాండావాసులు సర్పంచ్ నరహరి, నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి దృష్టికి పలుమార్లు తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని నాలుగు తండాల వాసులు తెలిపారు. తాండాలకు చెందిన కొంతమంది యువకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పరంలాల్ నాయక్, పెంట్యా నాయక్, గోపాల్ నాయక్, కుమార్ రాథోడ్, దాదాపు రూ.40 వేలు జమ చేసుకొని డాక్టర్ల ద్వారా గుంతలలో మట్టి పోసుకుంటూ రోడ్డును నిర్మించుకుంటున్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన తండాలకు సీసీ రోడ్ల నిర్మాణం కోసం మొదటి విడతగా 55 కోట్లు, గత వారం రోజుల క్రితం రెండవ విడతగా రూ.65 కోట్లు మంజూరయ్యాయని నాయకులు తెలుపగా ఆ డబ్బంతా ఎక్కడకు వెళుతుందని వారు ప్రశ్నించారు. సర్పంచ్ నరహరిని రోడ్డు కోసం అడగగా ఉపాధి హామీలో వేసుకోండని ఇష్టానుసారంగా మాట్లాడడం బాధ కలిగించిందని కాంగ్రెస్ కార్యకర్త పరంలాల్ నాయక్ తెలిపారు.

కంఠారెడ్డి తిరుపతిరెడ్డి రాజీనామాతో డీలాపడ్డ కాంగ్రెస్

- తిరుపతి రెడ్డితో మంత్రి హరీష్ రావు సన్నిహితుల మంతనాలు జరుపుతున్నట్లు పుకార్లు



నవతెలంగాణ - నిజాంపేట

కంఠారెడ్డి తిరుపతిరెడ్డి రాజీనామాతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డైలామాలో పడ్డారు. గత పది సంవత్సరాల క్రితం నిజాంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. కంఠారెడ్డి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి మండలంలో పార్టీ పటిష్టంగా తయారైంది. మండలంలోని గ్రామాలలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొచ్చిన కంఠారెడ్డిని కాదని మైనంపల్లి రోహిత్ రావుకు టిక్కెట్టు వస్తుందనడంతోటే కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఒక్కసారి ఉలిక్కిపడ్డారు. నిజాంపేట మండలంలో మాత్రం బీఆర్ఎస్ పార్టీ చాలా జోస్ మీద ఉన్నదని చెప్పొచ్చు. పది సంవత్సరాలు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ ఇంత అన్యాయం చేసిందంటే భవిష్యత్తులో మండల ప్రజలకు కూడా ఎంత అన్యాయం జరుగుతుందో ఏమో, తిరుపతి రెడ్డిని బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారని మంత్రి హరీష్ రావుతో చర్చలు కొనసాగుతున్నాయని ప్రచారం జరుగుతుంది. కంఠారెడ్డి బీఆర్ఎస్‌లోకి వెళ్లినట్లయితే పద్మా దేవేందర్ రెడ్డి విజయం నల్లేరు మీది నడకేనని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆమె విజయాన్ని ఎవరు ఆపలేరు. ఏది ఏమైనాప్పటికీ మెదక్ సీటు మాత్రం బీఆర్ఎస్ పార్టీ హస్తగతం కావడం ఖాయమంటున్నారు .

రాజకీయ పార్టీలకు కార్యకర్తలే బలం బలగం

- కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటాం
- ఉదయ్ పూర్ డిక్లరేషన్ అమలు చేస్తారని ఆశిస్తున్నాం
- కార్యకర్తల నిర్ణయం ప్రకారం భవిషత్ కార్యాచరణ
- టీ పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ



నవతెలంగాణ-మెదక్

ఏ రాజకీయ పార్టీలకు అయినా కార్యకర్తలే బలం, బలగం అని టీ పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని ద్వారకా గార్డెన్స్ లో అసెంబ్లీ నియోజకవర్గ కరుడు గట్టిన కాంగ్రెస్ వాదుల ఆత్మ గౌరవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయమే శిరోధార్యంగా భావిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఉదయపూర్ డిక్లరేషన్ పాటిస్తూ సామాజిక న్యాయం అంశాన్ని పాటిస్తూనే కుటుంబ రాజకీయాలపై స్పష్టమైన విధానం ప్రకటించిందన్నారు. ఈ విధానం ప్రకారం ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే టికెట్ కేటాయించే అవకాశం ఉన్నందున మెదక్ టికెట్ స్థానికులు కేటాయించాలన్న కార్యకర్తల అభిప్రాయాన్ని లెక్కలోకి తీసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అంతిమంగా కార్యకర్తల నిర్ణయం పరిగణనలోకి తీసుకునే నిర్ణయాలు ప్రకటిస్తామన్నారు. కార్యకర్తలే పార్టీకి పునాది అని, వారిని విస్మరించే పరిస్థితి రావొద్దని సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యకర్తల శ్రమతోనే రాజకీయాల పార్టీలు మనుగడ సాగిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పదేళ్ల నుంచి అధికారంలో లేకున్నా.. ఎంతో మంది నాయకులు కాంగ్రెస్‌లో కొనసాగుతున్నట్లు తెలిపారు. ఎంపిటిసిలు, కౌన్సిలర్లుగా కాంగ్రెస్ నేతలు గెలుపొంది ప్రతిపక్షంలో ఉండి అధికార పార్టీ చేసే అక్రమాల పై ఎదురొడ్డి పోరాడుతున్నట్లు తెలిపారు. అయితే ఇటీవల కొంతకాలంగా కార్యకర్తలు, నాయకులు అలజడికి గురవుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పార్టీ వీడారని తెలిపారు. దీంతో కార్యకర్తలు మానసిక వొత్తిడి గురయ్యారని, కార్యకర్తలకు ఆత్మ స్థైర్యం కల్పించేందుకు ఈ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ ఎక్కడ ఎవరికి టిక్కెట్లను కేటాయించలేదన్నారు. ఇంతకాలం కరుడు కట్టిన కాంగ్రెస్ నేతలుగా కేసులను తట్టుకొని నిలబడ్డామని, ఎవరూ అధైర్య పడొద్దని, తొందరపడి పార్టీని వీడోద్దను స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఎవరికి టికెట్ ఇచ్చినా కాంగ్రెస్ జెండా కిందనే పని చేయాలని, అందరితో కలిసిపోయి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో చిన్నశంకరంపేట్ మండల వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు శివకుమార్, ఎంపీటీసీలు, గొండ స్వామి, ప్రసాద్ గౌడ్, మెదక్ మండల ఎంపీటీసీలు శ్రీహరి, సిద్ధగౌడ్, మెదక్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ నాయక్, ఎస్సీ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు జంగర్ల గోవర్ధన్, అశోక్ నాయక్, హవేలిఘనపూర్ మండల సీనియర్ నాయకులు నాగిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల్ అధ్యక్షులు అధిల్ పాషా, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతాప్ప తదితరులు పాల్గొన్నారు.

బీసీ బంధుతో ఆదుకుంటున్న సీఎం కేసీఆర్

నాయకులు పురం-రవి ముదిరాజ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్ రాష్ట్రంలో అట్టడుగు వర్గాల్లో ఉన్న బీసీ కులాలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంతో బీసీ బంధు పథకంతో ఆదుకుంటున్నట్టు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పురం రవి ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పరికిబండ గ్రామానికి చెందిన, బీసీ బంధు చెక్కులు, ఒక్కొక్కరికి లక్ష రూపాయల చెక్కులు, వడ్ల సత్యనారాయణ, కమ్మరి కార్తీక్‌లకు గజ్వేల్‌లో నాయకులు పురం రవి ముదిరాజ్, నాయకులు చింతల ఆనంద్, బిఆర్ఎస్ నాయకులు, మంచ శ్రీరామ్ లు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన లక్ష రూపాయలతో వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని దాంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- సిఐటియు మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ మల్లేశం



నవతెలంగాణ-మెదక్

104 (ఎఫ్డిహెచ్ఎస్)ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ మల్లేశం పేర్కొన్నారు. మంగళవారం సమ్మెకు పిలుపునిస్తూ మెదక్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 104 ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మెలోకి వెళుతున్నట్లు తెలిపారు. 104 ఎఫ్ డి హెచ్ ఎస్ ఉద్యోగులకు 2021 సంవత్సరం నుంచి వాహనాలను ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసిన సందర్భంగా ఉద్యోగ భద్రత కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. ఉద్యోగులను డిహెచ్సి, సిహెచ్సిల ఏరియాల హాస్పిటల్‌లో టి హబ్ సెంటర్లో రి - డిప్లై చేసిందన్నారు. కరోనాలోనూ మూడు వేవ్ లలో 104 ఉద్యోగులు సేవలు అందించాలన్నారు. 104 ఎఫ్ డి హెచ్ ఎస్ ఉద్యోగులను రెగ్యులర్ చేయడంలో అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. జీవో నెంబర్ 60 ప్రకారం ఉద్యోగులకు స్లాబ్ పద్ధతిన వేతనాలు చెల్లించడం వలన తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. 104 ఉద్యోగులు ప్రభుత్వ ఆధీనంలోనే పని చేస్తున్నప్పటికీ కేవలం వేతనాలను మాత్రం ఏజెన్సీల ద్వారా చెల్లించడం వలన సకాలంలో ఉద్యోగులకు వేతనాలు అందడం లేదన్నారు. ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి, ప్రభుత్వం నేరుగా ట్రెజరీ ద్వారా వేతనాలను జమ చేయాలన్నారు. 104 ఎఫ్ డి హెచ్ఎస్ ఉద్యోగులను సెకండ్ ఏఎన్ఎంలుగా గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఇచ్చిన ఆప్షన్ ప్రకారం సొంత జిల్లాలో అవకాశం కల్పించాలన్నారు. 104 ఉద్యోగులకు హెల్త్ కార్డు, ఆరోగ్య భీమా సౌకర్యాలు కల్పించాలన్నారు. 35 క్యాజువల్ లీవులు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు అమలు చేయాలన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లను కంప్యూటర్ ఆపరేటర్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగులు రాజు, భూపతి, అవినాష్ గౌడ్, రమేష్, రవి, సంజయ్, నూరుద్దీన్, మధు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌లో కాంగ్రెస్ జెండాను ఎగురవేసే అవకాశం వచ్చింది

- పోలీసుల నిర్బంధాలు రోహిత్ విజయాన్ని అడ్డుకోలేవు
- నేడు మెదక్‌లో మైనంపల్లి సర్వమత ప్రార్థనలు
- కాంగ్రెస్ నేతలు జీవన్ రావు, గంగా నరేందర్
- కాంగ్రెస్ నాయకులు స్వచ్ఛందంగా పాల్గొనాలి



నవతెలంగాణ-మెదక్

మెదక్‌లో కాంగ్రెస్ జెండాను ఎగురవేసే అవకాశం వచ్చిందని, పోలీసుల నిర్బంధాలు, ఆంక్షలతో రోహిత్ విజయాన్ని అడ్డుకోలేరని కాంగ్రెస్ నేతలు యువ న్యాయవాది జీవన్ రావు, రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గంగా నరేందర్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం మెదక్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత నెల 28న ఢిల్లీలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ఆధ్వర్యంలో మైనంపల్లి హన్మంతరావు, అతడి తనయుడు రోహిత్ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. సోమవారం హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న మైనంపల్లి హన్మంతరావు, రోహిత్‌లకు ఘన స్వాగతం పలికేందుకు మెదక్ నియోజకవర్గం నుంచి వేల సంఖ్యలో అభిమానులు స్వచ్ఛందంగా తరలివెళ్లినట్లు తెలిపారు. ఈ క్రమంలో పోలీసులు ఐదంచెల వ్యవస్థను ఏర్పాటు చేసి పోలీసు బందో బస్తు చేసి ఆదుకోవడంతో పాటు స్వల్ప లాఠీ చార్జి జరిపారని తెలిపారు. మేడ్చల్, నర్సాపూర్ వైపు రాకుండా పోలీసులు కార్యకర్తలను నిర్బంధించారన్నారు. పోలీసుల నిర్బంధాలు ఆంక్షలు రోహిత్ విజయాన్ని అడ్డుకోలేవని స్పష్టం చేశారు. ఉద్యమంలో జైళ్లు, లాఠీ దెబ్బలు ఎన్నో చూశామన్నారు. ఎంత అణచి వేస్తే అంత తిరుగుబాటు చేస్తామని, మైనంపల్లికి వస్తున్న ప్రజాధరన చూసి తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. మెదక్ లో ఒక ఓటు ఇద్దరు ఎమ్మెల్యేల వ్యవస్థ నడుస్తుందని అసహనం వ్యక్తం చేశారు. దేవేందర్ రెడ్డి ఏ హెూదాలో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ప్రశ్నించారు. మెదక్ ప్రజలు ఎమ్మెల్యేను తిరస్కరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో దేవేందర్ రెడ్డి కేసీఆర్ కిట్ ఇచ్చి సమీక్షలో ఎలా పాల్గొంటున్నారని మండిపడ్డారు. ఈ వ్యవస్థకు నిర్మూలించాల్సిన బాధ్యత ఎవరికి లేదా అని, కలెక్టర్ స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించి తిరుగుబాటు చేస్తున వ్యక్తుల పైన కేసులు పెడుతున్నారని, మెదక్ ప్రాంతం పై ఇంకెన్ని రోజులు అజమాయిషీ చలాయిస్తారన్నారు. మెదక్ పర్యటనను అడ్డుకోవడంతో రోహిత్ విజయం ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. మెదక్‌లో కాంగ్రెస్ జెండా ఎగురేసే అవకాశం వచ్చిందని దేవేందర్ రెడ్డి లాంటి ధృతరాష్ట్రుడి పాలన పోవాలని కోరారు. కాంగ్రెస్ కార్యకర్తలే తమకు దిశ దశ చూపాలని, కాంగ్రెస్ నాయకత్వంలోనే పని చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఐక్యంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

నేడు మైనంపల్లి మెదక్ పర్యటన:

బుధవారం ఉదయం మైనంపల్లి హన్మంతరావు, రోహిత్‌ల మెదక్ నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు తెలిపారు. గుమ్మడిదల, నర్సాపూర్ మీదుగా ఉదయం 11 గంటలకు ఏడుపాయల అమ్మవారి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. అక్కడి నుంచి 12 గంటలకు పిట్లంబేస్ మెదక్ దర్గాలో, మెదక్ సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని తెలిపారు. కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, మైనంపల్లి స్వచ్ఛంద సంస్థ సభ్యులు, మాజీ సర్పంచ్ కు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సొసైటీ ఛైర్మన్ లు సిద్దిరాములు, మైనంపల్లి రంగారావు, సారా సత్య నారాయణ, పోతరాజు మనోజ్, సుధాకర్, రాజ సింగ్, నాగరాజు, నిజాం పేట, రామాయంపేట ముఖ్య నాయకులు ఉన్నారు.

ఆశాల సమస్యలు పరిష్కరించకుంటే ఎమ్మెల్యేలు, మంత్రుల పర్యటన అడ్డుకుంటాం

- రూ. 18 వేల వేతనం నిర్ణయించాలి
- సీఐటియు జిల్లా కార్యదర్శి బి.బస్వరాజ్
- మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి







నవతెలంగాణ-మెదక్

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించకుంటే ఎమ్మెల్యేలు, మంత్రుల పర్యటనలను అడ్డుకుంటామని సీఐటీయు జిల్లా కార్యదర్శి బి.బస్వరాజ్ పేర్కొన్నారు. మంగళవారం ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మెదక్ పట్టణంలోని తపాలా కార్యాలయం చౌరస్తా నుంచి ఆశా వర్కర్లు ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయం వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కార్యాలయ సిబ్బంది శ్రీశైలంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బస్వరాజ్ మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత తొమ్మిది రోజులుగా ఆశా వర్కర్లు శాంతియుతంగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. గౌరవ వేతనంగా పారితోషికాలు కాకుండా, కనీస వేతనం రూ. 18వేలు నిర్ణయించి ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 వేలు ఇస్తున్నామని గొప్పలు చెబుతున్నదని, కానీ మెదక్ జిల్లాలో ఎక్కడ ఆశా వర్కర్లకు రూ. 10 వేల వేతనం ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. కేవలం రూ. 9,750 ఇస్తూ చేతులు దులిపేసుకుంటుందన్నారు. కావున పెరిగిన ధరలకనుకూలంగా రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. లేనిపక్షంలో ఎన్నికల సమయం సమీపిస్తున్న వేళ తక్షణమే ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. లేదంటే ఎక్కడికక్కడ జిల్లాలో మంత్రులను, ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి సావిత్రి, నాయకురాలు స్వప్న, మంజుల, పద్మ, రాణి మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని విస్మరించారు

- మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి
- జిల్లా గౌరవ అధ్యక్షులు బస్వారాజ్
- ఛలో హైదరాబాద్‌కు తరలిన మెదక్ మున్సిపల్ కార్మికులు



నవతెలంగాణ-మెదక్

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని విస్మరించారని మెదక్ జిల్లా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు. బి.బస్వారాజ్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మెదక్ మున్సిపల్ కార్మికులు ఛలో హైదరాబాద్ ధర్నాకు బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం తరువాత మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన సీఎం 9 సంవత్సరాల నుంచి అధికారంలో ఉండి ఇచ్చిన మాటను విస్మరించారన్నారు. కరోనా కష్టకాలంలో మున్సిపల్ కార్మికులు ప్రతి ఇంటికి వెళ్లి శానిటైజేషన్ చేసి, రాజకీయ నాయకులు ఎవరు బయటికి రాకుండా మున్సిపల్ కార్మికులుగా ప్రజలకు సేవ చేశామని గుర్తుచేశారు. చాలీచాలని వేతనాలు ఇస్తున్న ప్రభుత్వం పర్మినెంట్ చేస్తారని ఎంతో ఆశతో ఉన్నామని తెలిపారు. కానీ చాలీచాలని వేతనాలు ఇస్తూ తమను బానిసలుగా పని చేయించుకుంటున్నారన్నారు. కనీస వేతనం రూ. 26 వేలను ఇవ్వాలని, కార్మికులందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, దహన సంస్కారాలు కార్మికునికి రూ.30 వేలు ఇవ్వాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మున్సిపల్ కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి నాగరాజు, నాయకులు పెంటయ్య, అమృతి, శ్రీను, నాగరాజు, పద్మ శోభ, లక్ష్మీ, పుశమ్మ, గీత, తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ సబిత



నవతెలంగాణ-నార్సింగి

ఎంపీపీ చిందం సబిత రవీందర్ మండలంలోని పలు గ్రామాలలో భూగర్భ డ్రైనేజ్ పనుల కొరకు రూ.20 లక్షల ప్రొసీడింగ్స్‌ను అందజేసి కొబ్బరికాయలు కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు. వల్లూరు గ్రామంలో భూగర్భ డ్రైనేజ్ పనులకు రూ.7 లక్షల ప్రొసీడింగ్స్ కాపీని సర్పంచ్ అనందాస్ మహేశ్వరి కి, భీం రావుపల్లి గ్రామానికి రూ.3 లక్షల ప్రొసీడింగ్స్ ప్రతిని సర్పంచ్ కాపు ఎల్లమ్మకు, నర్సంపల్లి గ్రామంలో సర్పంచ్ భారతమ్మ సత్యంకు రూ.5 లక్షల ప్రొసీడింగ్స్ ప్రతిని, పెద్ద తాండాకుగాను రూ.5 లక్షల ప్రొసీడింగ్స్ కాపీని సర్పంచ్ చత్రియా నాయక్‌కు అందజేసి కొబ్బరికాయలు కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి బంగారు తెలంగాణగా అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉన్నారన్నారు. అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. మారుమూల గ్రామాల్లో సైతం సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ లు, మురుగు కాలువలు నిర్మిస్తూ తనదైన శైలిలో రాష్ట్ర అభివృద్ధిలో దూసుకుపోతున్నారని కొనియాడారు. ముచ్చటగా మూడోసారి కూడా కెసిఆర్‌కే సీఎంగా పట్టం కట్టబెడతారన్నారు. మండల అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేసినందుకు సీఎం కెసిఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఆనంద మేరీ, ఏఈ పవన్, ఎంపీటీసీ సత్యనారాయణ, వల్లూరు ఉప సర్పంచ్ రాములు, వల్లూరు గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ వహీద్, మాజీ సర్పంచ్ అంబరీష, భీం రావుపల్లి ఉప సర్పంచ్ ఇస్తారమ్మ, వార్డు సభ్యులు బోయినీ భూషణం, ఇప్పకింది రాజమణి, తొనగల లక్ష్మి, ఇప్పకింది నరసింహులు, గ్రామ పంచాయితీ కార్యదర్శి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్లు ఇవ్వకుండా బదిలీలు జరిపితే డీఎస్సీని ముట్టడిస్తాం

- ఎస్‌జిటి ఉపాధ్యాయ సంఘం



నవతెలంగాణ-వెల్దుర్తి

సెకండ్ గ్రేట్ టీచర్ ఉపాధ్యాయులకు రావలసిన పదోన్నతులు షెడ్యూల్ కొనసాగించకుండా కేవలం బదిలీలను మాత్రమే కొనసాగించే విధంగా ప్రభుత్వం ఉందని ఇలాగే కొనసాగితే డీఎస్సీని ముట్టడిస్తామని ఎస్జిటి ఉపాధ్యాయ సంఘాల ఉపాధ్యాయులు స్పష్టం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఎస్జీటీయూ తెలంగాణ ప్రధాన కార్యదర్శి అరికర వెంకటేశం మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లో పదోన్నతులు లేని ఉపాధి ఎస్ జి టి ఎల్ పి టిలకు పదోన్నతులు లేని బదిలీలను ఒప్పుకునే పరిస్థితి లేదన్నారు అవసరమైతే విధులను బహిష్కరిస్తూ సహాయ నిరాకరణతో పాటు డీఎస్సీ ముట్టడికి సిద్ధంగా ఉండాలని ఎస్జీటీయు పక్షాన ఉపాధ్యాయ బృందాలను కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ జి టి యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కరివేద భూపాల్ రెడ్డి తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులుగా సయ్యద్ బిన్ సుల్తాన్

- నర్సారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్న సయ్యద్ బిన్ సుల్తాన్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులుగా సుల్తాన్ నియామకమయ్యారు. మంగళవారం సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కాంగ్రెస్ పార్టీ హయంలోనే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజవర్గం నేతలు సీనియర్ నాయకుడ నెంటూరు సర్పంచ్ నిమ్మ రంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, మైనార్టీ సీనియర్ నాయకులు సాజిద్, రాష్ట్ర కార్యదర్శి గోపాలురావు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు వంటేరు నరేందర్ రెడ్డి, జగదేవపూర్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, గాజ్వెల్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు పరుచూరి రాజు వెంకటరెడ్డి వర్గల్ మండల అధ్యక్షులు సందీప్ రెడ్డి, వర్గల్ మాజీ ఎంపీపీ మోహన కుకునూరు పల్లి మండల అధ్యక్షులు వీరపాక శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జెసిపి రవి జిల్లా మైనార్టీ నాయకులు డాక్టర్ వాయిద్ ఖాన్ గజ్వేల్ మండల సేవాదళ్ అధ్యక్షులు శివారెడ్డి గజ్వేల్ టౌన్ అధ్యక్షులు మొనగారి రాజు గజ్వేల్ టౌను ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, గజ్వేల్ టౌన్ యూత్ అధ్యక్షులు నేత నాగరాజ్ సేవాదళ్ టౌన్ అధ్యక్షులు బాబా ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గం అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి జిల్లా నాయకులు జమాల్ పూర్ విఠల్ నాయిని తిరుపతి మైనార్టీ టౌన్ అధ్యక్షులు జాంగిర్ లు ఉన్నారు. తనపై నమ్మకంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేయడంపై ఆయన నాయకులకు సయ్యద్ బిన్ సుల్తాన్ కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ నేతలకే దళితబంధు ఇస్తున్నరు



నవతెలంగాణ-కొల్చారం

బీఆర్ఎస్ నేతలకే దళితబంధు ఇస్తున్నారని మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన కొందరు దళితులు ఆరోపించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ విఠల్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిష్టాపూర్ గ్రామానికి దళితబంధు పథకంలో భాగంగా నాలుగు యునిట్లు మంజూరు కాగా అందులో ఎస్సీ కేటగిరీలో ని మాదిగలకు 3, మాల కుటుంబాలకు 1 యునిట్లను ఎంపిక చేస్తామని గత రెండు రోజుల క్రితం సర్పంచ్ తిరునగరి గోదావరి చెప్పడం జరిగిందన్నారు. తాము సమన్వయం చేసుకోడానికి కొద్దిగా ఆలస్యం జరిగినందున ఆకస్మత్తుగా ఏకపక్ష నిర్ణయంతో తమకు కావలసిన వారినే సర్పంచ్ ఎంపిక చేశారని ఆరోపించారు. ఇదేమిటని అడిగితే ఇచ్చిన గడువులోగా మీరు తమకు పేర్లు ఇవ్వలేదని ఇప్పుడు సమయం లేదని మాట దాటవేస్తున్నరని ఆరోపించారు. ఎవరైనా ప్రశ్నిస్తే మీరు మాకు ఓటు వేయలేదని తేల్చిచెప్పుతూ ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ తమను హేళన చేశారని, బీఆర్ఎస్ నేతలనే ఎంపిక చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయని, తమను పూర్తిగా సర్పంచ్ విస్మరిస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా అధికారులు ఎట్టిపరిస్థితుల్లో కిష్టాపూర్ గ్రామ దళితబంధు యునిట్లను నిలిపివేయాలని వారు కోరారు. గ్రామస్తులు ఏగొండ, నర్సింహులు, అశోక్, నాగరాజు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం లేక చదువులకు దూరమవుతున్న విద్యార్థులు

నవతెలంగాణ-వెల్దుర్తి: బస్సు సౌకర్యం లేక విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని బిఎస్పి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి నాళ్ళ చెరువు నరేంద్ర గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మెదక్ నర్సాపూర్‌కు చెందిన డిపో నుంచి బస్సులు తూప్రాన్ నుంచి వయా వెల్దుర్తి మంగళపర్తి అల్లిపూర్ మీదుగా నర్సాపూర్ వరకు నిరంతరయంగా బస్సులు నడపాలని కోరారు. బస్సు సౌకర్యం లేక ఆటోలు నిండక బడికి వెళ్లడానికి సమయం సరిపోక చదువులను మధ్యలోనే ఆపివేయడం జరుగుతుందన్నారు బస్సు సౌకర్యం ఉంటే విద్యార్థులకు పాఠశాలలకు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు ఇప్పటికైనా రెండు డిపోల మేనేజర్లు చొరవ తీసుకొని విద్యార్థుల కోసం బస్ సౌకర్యాలను కల్పించాలని కోరారు

18 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి

- పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర శర్మ
- పీఆర్‌సీ కమిటీ ఏర్పాటును స్వాగతిస్తున్నాం



నవతెలంగాణ-సిద్దిపేట

18 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర శర్మ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 5శాతం ప్రకటించడం పట్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు అసంతృప్తితో ఉన్నారని అన్నారు. ఎంతో కాలంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఎదురుచూస్తున్న పీఆర్సీ కమిటీని ప్రభుత్వం నియమించడం హర్షణీయమన్నారు. మధ్యంతర భృతిని కేవలం 5 శాతం ప్రకటించడం శోచనీయమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు కనీసం 18 శాతం ప్రకటిస్తారని ఆశగా ఎదురుచూస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి 5 శాతం ఐ ఆర్ ప్రకటిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరాజం, ఆస లక్ష్మణ్, బొల్లం రాజశేఖర్, ఎర్ర పార్థసారథి, ఎల్లేష్ , కూరాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

4

సిద్దిపేట

బుధవారం | 04 అక్టోబరు 2023 | www.navatelangana.com

ఆశా వర్కర్ల సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం

నవతెలంగాణ- మిరుదొడ్డి



వైద్య సేవలందిస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని సీఐటీయూ నాయకులు ఏల్లం అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18000 అమలు చేయాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం కల్పించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఇన్సూరెన్స్ కార్డులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని కోరారు. ప్రమాద బీమా సౌకర్యం రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. పారితోషికం లేని పనులు ఆశలతో చేయించరాదన్నారు. పనిభారం తగ్గించాలి, జాబ్ కార్డు విడుదల చేయాలన్నారు. ఆశాలకు ప్రసూతి సెలవు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు శిరీష, ప్రేమ, మనెమ్మ, మంజుల పాల్గొన్నారు.

ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కేసిఆర్‌దే

- మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-ములుగు



కాంగ్రెస్ పార్టీ హయాంలో ఉచిత కరెంటును ఉత్త కరెంటు చేశారని మంత్రి హరీశ్ రావు ధ్వజమెత్తారు. మంగళవారం మండలంలోని బండ మైలారం పారిశ్రామిక వాడలో 33/11 కేవీ విద్యుత్తు సబ్ స్టేషన్ తునికి బొల్లారం గ్రామంలో 33/11 కేవీ విద్యుత్తు సబ్ స్టేషన్ ,35 లక్షలతో నిర్మించిన బహిలింపూర్ గ్రామపంచాయతీ, చిన్న తిమ్మాపూర్ గ్రామపంచాయతీ లను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, ఏఎంసీ చైర్మన్ జహంగీర్ డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి రాష్ట్ర యూత్ వింగ్ అధ్యక్షుడు జుబేర్ పాషా, ఎంపీపీ లావణ్య అంజన్న గౌడ్, జెడ్పీటీసీ జయమ్మ అర్జున్ గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి పీఏసీఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్ లతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ఉచిత కరెంటును ఉత్త కరెంటుగా చేశారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంటు ఇచ్చి రైతుల ఆత్మహత్యలను తగ్గించిందన్నారు. ప్రతి ఇంటకీ కేసీఆర్ పథకం వెళ్తుందన్నారు. రూ.200 రూపాయల పెన్షన్ను రూ.2000 చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఆడబిడ్డ మంచినీళ్ల కోసం బావుల వద్దకెళ్లి బిందెలతో మోసుకునే పరిస్థితి ఉండేదన్నారు. మిషన్ భగీరథతో ఇంటి ముందర నల్ల తిప్పితే నీళ్ల వస్తున్నాయన్నారు. కేసీఆర్ ను లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో

నవతెలంగాణ-మద్దూరు



కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే ఎస్ పిలుపు మేరకు మంగళవారం మండల కేంద్రంలో అక్టోబర్ 3ను బ్లాక్ డే గా పాటించారు. రైతు సంఘం ,వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తెచ్చిన రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని లకీంపూర్ కేరి లో. శాంతియుతంగా రైతులు చేసిన నిరసన కార్యక్రమం పై కేంద్రమంత్రి అజయ్ కుమార్ మిశ్రా కుమారుడు ఆశీస్సు మిశ్రా కాన్వాయ్‌తో రైతులపైకి ఎక్కించి నలుగురు రైతులు, విలేకరి చావుకు కారణమయ్యాడన్నారు. అనేక మంది గాయాల పాలయ్యారన్నారు. ఈ దాడికి పాల్పడిన కేంద్ర మంత్రిని మంత్రి మండలి నుండి వెంటనే భర్త రఫ్ చేయాల డిమాండ్ చేశారు. ధాన్యానికి కనీస మద్దతు ధర చట్టం చేయాలన్నారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా రైతులను, కార్మికులను ఏకం చేసి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం,సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎండి షఫీ, జక్కుల ఎల్లయ్య, బియ్యా రాజయ్య, అల్ల రమేష్, పల్లపు రాజయ్య, ఐయాలం, పిట్టల నరేష్, ఎట్టమైన పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలి

- వ్యకాస జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో
- కేంద్ర ప్రభుత్వం విధానాలను నిరసిస్తూ ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-చేర్యాల



మోడీ అనుసరిస్తున్న రైతు,కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని, రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వ్యకాస జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా మంగళవారం కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మండలం ము స్త్యాల గ్రామంలోని జాతీయ రహదారి బస్టాండు వద్ద ప్రధానమంత్రి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ లకింపూర్ లో జరిగిన దారుణ సంఘటన తరువాత మోడీ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తా అని చెప్పి అనేక హామీలు ఇచ్చి మాట తప్పాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి చందు, రేపాక కుమార్, గుండ్ర రవీందర్, బైకన శ్రీనివాస్, ఎండి. ఎజాస్, బ్రహ్మయ్య, సహదేవులు, చిమ్మరవి, తరిగొప్పుల నర్సింలు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

అంగన్వాడీ, ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల నిర్లక్షం

నవతెలంగాణ- గజ్వేల్



మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్వాడీ, గ్రామపంచాయతీ, ఆశ కార్మికుల సమస్యల పరిష్కరించాలని, కనీస వేతనం రూ.26 వేలివ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. గజ్వేల్ కు వచ్చిన మంత్రి మంత్రి హరీశ్‌రావును కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో వంట చేస్తున్న కార్మికులకు సంవత్సరం నుండి బిల్లులు రావడం లేదన్నారు. గుడ్ల ధర పెరగడం వలన వంట చేసే కార్మికులు అప్పులపాలు అవుతున్నారన్నారు. బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పించాలన్నారు. ఆరేళ్లుగా అంగన్వాడి టీచర్లకు ఇవ్వాల్సిన టీఏడీఎలు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం ఆర్భాటంగా 5000 మందికి ఇల్లు ఇస్తామని చెప్పి పది సంవత్సరాలు గడిచినా ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు. గజ్వేల్ పట్టణ ప్రజలను ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. సమగ్రంగా సర్వే నిర్వహించకుండా డ్రా తీశారన్నారు. 20 సంవత్సరాలుగా గజ్వేల్ పట్టణంలో కిరాయికి ఉంటున్న, గతంలో ఇచ్చిన పట్టా సర్టిఫికెట్ ఉన్న వారికి అన్యాయం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణవాసులు పద్మ, నర్సింలు, మహేందర్, యాదగిరి, సంపత్, మధ్యాహ్నం భోజన కార్మిక సంఘం నాయకులు బాల లక్ష్మీ, బాసయ్య లక్ష్మీ, కనకవ్వ, అమృత, మైసయ్య, యాదమ్మ, రెహనా, వైష్ణవి పాల్గొన్నారు.

మాంకాల నవీన్ కుమార్‌కు డాక్టరేట్

నవతెలంగాణ - సిద్దిపేట



జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా మనం ఇంటర్నేషనల్ ఫౌండేషన్ మాంకాల నవీన్ కుమార్ చేసిన సేవలను గుర్తించి హైదరాబాదులో సిటీ కల్చర్ సెంటర్లో నేషనల్ మహాత్మా గాంధీ శాంతి సేవా రత్న అవార్డుతో పాటు డాక్టరేట్ అందజేశారు. ఈ సందర్భముగా మనం ఫౌండేషన్ నిర్వాహకులు చక్రవర్తి మాట్లాడుతూ సమాజానికి సేవ చేస్తూ, దైవసంబంధిత కార్యక్రమాలతో పాటు, నిరుపేద ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహించే వారిని గుర్తించి నేషనల్ మహాత్మ గాంధి శాంతి సేవా రత్న అవార్డు అందజేశామన్నారు. మాంకాల నవీన్ కుమార్ వాసవి క్లబ్ సిద్దిపేట అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి అంతర్జాతీయ స్థాయిలో అత్యధిక సేవలను అందించి, జోన్ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ సేవా పురస్కారాలు పొందారని తెలిపారు. ప్రస్తుతం శ్రీ సంతోషిమాత దేవాలయము కి చైర్మెన్ గా బాధ్యతలు నిర్వహిస్తూ, పలు సేవా సంస్థల్లో సభ్యుడిగా కార్యవర్గ సభ్యులు గా ఉన్నారని తెలిపారు. పురస్కారాల గ్రహీత మాంకాల నవీన్ కుమార్ మాట్లాడుతూ తనకు జీవితములో మర్చిపోలేని పురస్కారం పొందానని , అందించిన మనం ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

లక్ష ఓట్ల మెజార్టీతో కేసీఆర్‌ను గెలిపించాలి

- గజ్వేల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల జోరు
- బీఆర్ఎస్‌లో శ్రేణుల్లో రెట్టింపు ఉత్సవం
- మంత్రి హరీష్ రావు సుడిగాలి పర్యటన

నవతెలంగాణ- గజ్వేల్

వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పిలుపు నిచ్చారు. మంగళవారం ఆయన గజ్వేల్ నియోకవర్గంలో పలు అభివృద్ధి పనుల ప్రారంబించారు. రూ.1000 కోట్లకు సంబంధించిన పనులకు ప్రారంభం, శంకుస్థాపనలు చేయాల్సి ఉండగా రూ.530.76 కోట్ల విలువగల పనుల్ని మాత్రమే మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నుంచి పోటీ చేయనున్న సీఎం కేసీఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత నియోజకవర్గ ప్రజలపై ఉందన్నారు. 50 ఏళ్లుగా నీటి కష్టాలతో బాధపడుతున్న నియోజకవర్గ ప్రజలకు రక్షిత మంచినీటిని అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. జిల్లా ఆసుపత్రిని తెచ్చి గజ్వేల్ గౌరవాన్ని, ప్రతిష్టను కేసీఆర్ పెంచారని పేర్కొన్నారు. గజ్వేల్ కు గూడ్స్ రైలు మాత్రమే వచ్చేదని, ఇక నుంచి ప్యాసింజర్ రైలు నడవటం ప్రారంభమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే వెయ్యి కోట్లు వెచ్చించి సిద్దిపేట జిల్లాకు రైలు తెచ్చుకున్నామని పేర్కొన్నారు. గజ్వేల్ లో పదివేల మందికి గృహలక్ష్మి ఇండ్లు మంజూరు చేశామన్నారు. దేశంలో గజ్వేల్ ఆదర్శ నియోజకవర్గంగా నిలిచిందన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి చూసి అధ్యయనం చేసే స్థాయికి గజ్వేల్ చేరిందన్నారు. పనిచేసే కేసీఆర్ ను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటే కేసీఆర్ గౌరవం పెంచుతాడు మనల్ని కాపాడుకుంటారన్నారు. కేసీఆర్ అంటే ఒక నమ్మకం కేసీఆర్ మ్యానిఫెస్టోలో చెప్పిన, చెప్పని హామీలన్నీ నెరవేర్చారని పేర్కొన్నారు. కేసీఆర్ వచ్చాక రైతు ఆత్మగౌరవం, ఆత్మ విశ్వాసం, భూమి విలువ పెరిగిందన్నారు. గతంలో రైతు ఆత్మహత్యలు చూసేవాళ్లం కానీ..! సీఎం కేసీఆర్ హయాంలో రైతే రాజు అనే నినాదం నిజం అయ్యిందన్నారు. ములుగు, వర్గల్, కొండపాక, గజ్వేల్ మండలం బయ్యారం గ్రామంలో కోట్లాది రూపాలు నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నాడని మంత్రి కితాబిచ్చారు. ములుగు మండలం బండ మైలారం పారిశ్రామిక వాడలో 33/11 కేవీ విద్యుత్తు సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. నియోజకవర్గ కేంద్రమైన గజ్వేల్ లో పత్తి మార్కెట్ యార్డును మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. కొండపాక మండలంలో సమీకృత భవనం, యూత్ భవనాన్ని ప్రారంభించారు. గజ్వేల్ వైశ్య ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని కూడా ప్రారంభించారు. రూ. 300 కోట్లతో నిర్మించుకున్న ఔటర్ రింగ్ రోడ్డు ప్రారంభం చేశారు. వర్గల్ మండలం అవుసులోనిపల్లి గ్రామ పంచాయతీ







భవనాన్ని, మండల కేంద్రం లో జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ మెదక్ నూతన బ్రాంచ్ ను మంత్రి ప్రారంభించారు. గజ్వేల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి వెంట ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజా శర్మ, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు పాల్గొన్నారు

అమరుల ఆశయ సాధనే బీఆర్ఎస్ లక్ష్యం

- పార్టీకి కార్యకర్తలు సైనికుల్లాంటివారు
- మెదక్ ఎంపీ, భారాస దుబ్బాక నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-మిరుదొడ్డి

అమరుల ఆశయ సాధనే భారాస లక్ష్యమని మెదక్ ఎంపీ, భారాస దుబ్బాక నియోజకవర్గ శాసనసభ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో తెలంగాణ తల్లి, ఆచార్య జయశంకర్ విగ్రహాల ఆవిష్కరణతో పాటు భారాస పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ స్థాయి కార్యకర్తలతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ బంగారు తెలంగాణ పునర్నిర్మాణంలో పార్టీలకతీతంగా భాగస్వాములు కావాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. రాబోయే ఎన్నికల్లో చిన్నపొరపాటు చేసినా రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని మర్చిపోవాల్సిందేనన్నారు. 60 ఏళ్లలో చేయని అభివృద్ధి, 9 ఏళ్లలోనే కేసీఆర్ సారథ్యంలో సాధ్యమైందన్నారు. తెలంగాణ సాధనలో భారాస ఎన్నో పల్లాలను చూసిందన్నారు. భాజపా ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు నియోజకవర్గ ప్రజలకు ఎందుకు అమలు పరచడం లేదని ప్రశ్నించారు. స్వార్థం రాజకీయాలతో ప్రజలను మోసం చేస్తున్న నాయకులకు రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. భాజపా, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అభివృద్ధి అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందన్నారు. ప్రభుత్వ సంస్థలను విక్రయించడంలో భాజపాకు ట్రాక్ రికార్డు ఉందన్నారు. ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పార్టీలకు



తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మూడు పంటలు ఇచ్చే కేసీఆర్ కావాలో, మూడు గంటలు విద్యుత్తు చాలన్న కాంగ్రెస్ కావాలో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. ఎంపీపీ సాయిలు, జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీ, ఆత్మకమిటీ చైర్మన్ భాస్కరాచారీ, వైస్ ఎంపీపీ రాజులు, సర్పంచిల ఫోరం మండలాధ్యక్షుడు బాలరాజు, భారాస మండలాధ్యక్షుడు అంజిరెడ్డి, నాయకులు మనోహర్రావు, కమలాకర్రెడ్డి,మల్లేశం గౌడ్ , దుర్గా రెడ్డి, గొల్ల రాములు , లింగం, రాధాకృష్ణ, బాబు, రాజు, నితిన్ , రాజు సభ్యులు హైమద్ ,పర్శరాము గౌడ్, స్వామి, ఆయా గ్రామాల సర్పంచులు బాలరాజు,బాల్ నర్సింలు, భారతి భూపతి గౌడ్ రాములు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె

నవతెలంగాణ -దుబ్బాక

దుబ్బాక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని కోరుతూ గత 23 రోజులుగా అంగన్వాడి ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.భాస్కర్ పాల్గొని మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగులతో చర్చలు జరిపి డిమాండ్లు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వంగా వ్యవహరించడం సరికాదన్నారు. న్యాయంగా పోరాడుతున్న అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. .అంగన్వాడి ఉద్యోగులు, ప్రభుత్వాలకు ఇటు ప్రజలకు వారధిగా ఉంటూ అనేక రకాల సేవలు అందిస్తున్నారని తెలిపారు. సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి.జి.పద్మ, అంగన్వాడిలు,విజయ,పద్మలత, మంజుల,స్వరూప,బాబయ్, అనురాధ, బాబాయ్,లక్ష్మి ,రమ,పుష్ప, పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

అంగన్వాడీ ఉద్యోగులపైన రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకొని, చర్చలు జరపాలని, అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 23వ రోజు అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు ఎస్ఎఫ్ఐ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారం లోకి రాకంటే ముందు ధర్నా లు రాస్తారోకో లు ఉండవని అన్నారని, రాష్ట్రంలో అంగన్వాడీలు రోడ్లపైకి వచ్చి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పోరాటం చేస్తున్న స్థానిక మంత్రి హరీశ్ రావు క్యాంపు కార్యాలయం కూతవేటు దూరంలో ఉన్న సమస్యలను పరిష్కరించడం లో విఫలమయ్యారని విమర్శించారు. అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు ఎస్ ఎఫ్ ఐ సిద్దిపేట జిల్లా కమిటీ గా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం





సంజీవ్, జిల్లా సహాయకార్యదర్శి చెప్యాల సంతోష్ , నాయకులు నితిన్, అభి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యాన్ని వీడాలి

- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆముదాల మల్లారెడ్డి
- లకింపూర్ హత్యాకాండను నిరసిస్తూ మోడీ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-చేర్యాల

కేంద్రంలోనిబీజేపీ ప్రభుత్వం రైతుల పట్ల అనుసరిస్తున్న నిర్లక్ష వైఖర్ని సహించబోమని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆముదాల మల్లారెడ్డి అన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లకింపూర్ హత్యాకాండను నిరసిస్తూ మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ రైతుల హత్యాకాండ కు కేంద్రమంత్రి అజయ్ మిశ్రానే కుట్రపన్నారని ఆరోపించారు. అజయ్ మిశ్రా ను తక్షణమే కేంద్ర మంత్రి మండలి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ లకింపూర్ ఖైరిలో రైతులు నిరసన వ్యక్తం చేస్తున్న సందర్భంలో క్రీడాకారులు ఉపయోగించే వాహనాలలో వచ్చి రైతులపైకి వాహనాలను ఎక్కించడం తో రైతులు, ఒక విలేఖరి మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల్ని చంపిన వ్యక్తులపై ఎలాంటి చర్య తీసుకోలేదని విమర్శించారు. ఇప్పటికైనా నల్ల చట్టాలను రద్దు చేయాలని లేకుంటే భవిష్యత్తులో రైతులను ఏకం చేసి పోరాటాలను ఉధృతం చేస్తామని కేంద్రాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐనాపూర్ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు రాళ్ల బండి నాగరాజు, గొరె శ్రీనివాస్, ముస్త్యాల ప్రభాకర్, మల్కని ఎల్లయ్య, రాళ్ల బండి భాస్కర్, గర్నపల్లి చంద్రం, బోయిని మల్లేశం, కత్తుల నరసింహారెడ్డి, ఎండి.అజ్గర్,మర్యాల సత్తయ్య, మేర్గోజు మహేష్, కొంగరి శ్రీధర్,గుండ్ర రవీందర్, మాచర్ల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర సహాయ మంత్రి అజయ్ మిశ్రాను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-కొండపాక



లక్కింపూర్ కేరిలో రైతులపై కారు నడిపి చంపిన కేంద్ర సహాయ మంత్రి అజయ్ మిశ్రాను మంత్రివర్గం నుండి తొలగించి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వెలికట్ట గ్రామం అంబేద్కర్ విగ్రహం వద్ద సీఐటీయూ, రైతు సంఘం, వ్యకాస ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈసందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి, జిల్లా కమిటి సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ లఖీంపూర్ కేరి లో రైతులు ,విలేకరి మరణానికి కారణమైన అజయ్ కుమార్ మిశ్రా ను మంత్రివర్గం నుండి తొలగించాలని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, ప్రదర్శనగా వెళుతున్న రైతులపై వాహనాలతో తొక్కించి కిరాతకంగా హత్య చేసిన అజయ్ కుమార్ మిశ్రా కుమారుడు అశీస్ మిశ్రను కఠినంగా శిక్షించాలలన్నారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మన రాష్ట్రంలో ప్రభుత్వం కొనసాగిస్తున్న రుణమాఫీ పూర్తి స్థాయిలో త్వరితగతిన చేయాలన్నారు. కౌలు రైతులను గుర్తించి రుణ అర్హత కార్డులు ఇవ్వాలని వారికి బ్యాంకు లోన్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని 24 గంటల విద్యుత్తు సరఫరా నికరంగా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు కాస కనకయ్య, బర్మా కొమురయ్య ఉప్పలయ్య అమ్ముల సత్తయ్య యాదగిరి, వ్యకాస మండల అధ్యక్ష కార్యదర్శులు కొమురవెల్లి కనకయ్య తాటోజు రవీంద్ర చారి, రైతు సంఘం ముక్కెర బాల నరసయ్య ఉప్పలయ్య గొడుగు నారాయణ రేణుక లక్ష్మి ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా రాజ్ కుమార్

నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్



ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే దర్మేంద్ర సమక్షంలో మంగళవారం నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. ఏఐవైఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా జనగాం రాజ్ కుమార్, జిల్లా కార్యదర్శి గా కనుకుంట్ల శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు గా కూడిక్యాల రాజు, బిచ్చాల శ్రీనివాస్ సహాయ కార్యదర్శులు గా మిట్టపల్లి సుధాకర్, కందుకూరి అంతయ్య, జిల్లా కోశాధికారి గా రాయకుంట మంజులాల తో పాటు కార్యవర్గం 15 మంది, 21 మంది కౌన్సిల్ తో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎన్నిక కు సహకరించిన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డీ, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే దర్మేంద్ర కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎస్ జీ ఎఫ్ వాలీబాల్ క్రీడలకు నర్మెట విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-నంగునూరు



పాఠశాలల క్రీడా సమైఖ్య ఆధ్వర్యంలో శనివారం సిద్దిపేట డిగ్రీ కాలేజ్ స్టేడియం (గ్రౌండ్స్) లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడా పోటీలలో నంగునూరు మండలం నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఎంపికయ్యారు. అండర్- 14 బాలికల విభాగంలో ద్వితీయ బహుమతి సాధించారు. పోచమ్మ కాడి పిల్లి శివాని, శిరీష, బొజ్జ షైనీ, నార్లపురం ప్రణవి, నాగిళ్ల శ్రీజ వైష్ణ, గట్టు సిరివల్లి, శ్రీవల్లి గీత చక్కటి ప్రతిభ కనబరిచారు. అండర్- 17 బాలికలు తృతీయ బహుమతి పొందిన వారు బందారం వర్ష, నీల ప్రవళిక, చేర్యాల వైష్ణవి, కాలకుంట్ల హర్షిత, దీమగోని శ్రీజాష్మిని, పుష్పాల సంధ్యారాణి, ఎల్లంకి సంజన, గంధమాల సిరిచందన, రాజగోపాల్ పేట స్వాతి, మదియా, స్పందన పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచారు. జోనల్ స్థాయి (సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్) కి ఎంపికయ్యారు. మెదక్ లో జరిగే అండర్- 14 బాలికల విభాగం నుండి పోచమ్మకాడి పిల్లి శివాని, శిరీష, వైష్ణ, షైనీ, అండర్ -17 బాలికల విభాగంలో బందారం వర్ష, చేర్యాల వైష్ణవి ఎంపికైనారు. చక్కటి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు క్యాతం రాజ్ కుమార్, విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఇంచార్జి ఎంఈఓ తగిరెడ్డి దేశిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, ఎస్ఎంసీ చైర్మన్ వెంకన్న, గ్రామ సర్పంచ్ అజీజ్, ఎంపీపీ జాప అరుణ రామచంద్ర రెడ్డి,మాజీ ఎంపీపీ శ్రీకాంత్ రెడ్డి ఎంపీటీసీ శనిగరం బాబు, ఉపసర్పంచ్ గొట్టే కుమార్ గ్రామస్తులు అభినందించారు.

విజ్ఞప్తి చేసిన పట్టించుకునే నాథుడేలేరు..?

- పోతారంలో విస్తృతంగా లక్కపురుగు వ్యాప్తి
- లక్కపురుగు నివారణకు సత్వర చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి

నవతెలంగాణ-బెజ్జంకి

లక్కపురుగు విస్తృతంగా వ్యాప్తి చెంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నివారణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసిన పట్టించుకునే నాథుడేలేరని మండల పరిధిలోని పోతారం గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గోదాముల నిర్వహణపై వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధికారులు,పాలకవర్గం సభ్యులు అలసత్వం వహించడం వల్ల లక్కపురుగు వ్యాప్తి చెందుతుండడంతో రాత్రి వేళల్లో పోతారం గ్రామ ప్రజలు గగ్గోలు పడుతూ నిద్రలేమి సమస్య తలెత్తుతోందని..గతంలో పలుమార్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకోవడంలేదని అవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైన ఏఎంసీ పాలకవర్గం సభ్యులు,అధికారులు గోదాముల నిర్వహణపై దృష్టి సారించి లక్కపురుగు నివారణకు సత్వర చర్యలు చేపట్టాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.సమస్యను నవతెలంగాణ మంగళవారం ఏఎంసీ చైర్మన్ చంద్రకళ దృష్టికి తీసుకువేళ్లగా లక్కపురుగు నివారణకు వేంటనే చర్యలు చేపడుతామని తెలిపారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

నవతెలంగాణ-చేర్యాల



పెంచిన వేతనాలతో పాటు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మెలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ రాజేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు.అనంతరం ఎంఈఓ మొగుళ్ల నర్సింహారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ దాసరి కళావతి మాట్లాడుతూ పెరిగిన వేతనంతో పాటు పెండింగ్ బిల్లులను జూలై నెల నుంచి చెల్లిస్తామని విద్యా శాఖ మంత్రి చెప్పి నేటి వరకు చెల్లించలేదని అన్నారు. దీంతో కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వెంటనే బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రకళ,పాషా, వజ్రమ్మ, గంగ, లత, పద్మ, బాలమ్మ, వెంకటయ్య స్వరూప, ఉప్పలవ్వ, ఐలయ్య పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

నవతెలంగాణ-మర్కూక్

సీఎం సహాయ నిధి పేదలకు ఎంతో లబ్ధి చేకురుతుందని మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన సాయిరెడ్డి భాగ్యమ్మకు ఆయన మంగళవారం రూ. 20 వేల సీఎం సహాయ నిధి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మొర్సు శ్రీనివాస్ రెడ్డి, సాయిని మహేష్, పాపోళ్ల రాజు, స్వామి, నవీన్, సంజీవ రెడ్డి ,తదితరులున్నారు.





పర్మినెంట్ చేయాలని ఇతర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఈ నెల 4న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా బుధవారం అర్ధరాత్రి నుంచే వేలాది మంది అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పోలీసుల నిర్బంధాన్ని ఎదురిస్తూ హైదరాబాద్‌కు తరలివెళ్లారు. ప్రగతి భవన్ ముట్టడికి ఉమ్మడి జిల్లా నుంచి బయలు దేరిన అంగన్‌వాడీలు

ప్రమాదవశాత్తు నీటమునిగి వ్యక్తి మృతి



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని సర్దన గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన కట్ట కిషన్ (54) మృతి చెందాడు. ఈ క్రమంలో సోమవారం గ్రామ శివారులో ఉన్న పొలం వద్దకు కిషన్ వెళ్లాడు. మంజీరా నదిలో ఉన్న బోరు మోటరును సరిచేసే క్రమంలో ప్రమాదవశాత్తు నీటమునిగి కిషన్ మృతి చెందాడు. రాత్రి అయిన కిషన్ ఇంటికి రాకపోవడంతో పొలం వద్ద చుట్టు పక్కల వెతికినా ఆచూకి లభించలేదు. మంగళవారం ఉదయం పొలం వద్దకు వెళ్లి చూడగ ఒడ్డుపై బట్టలు కనిపించాయి. నదిలో చూడగ కిషన్ మృతదేహం కనిపించింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి, మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం మెదక్ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య దుర్గవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆనంద్ గౌడ్ వివరించారు.

అంగనవాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

- అక్టోబర్ 4న ఛలో హైదరాబాద్ ధర్నాను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-తొగుట

అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు రూ.26 వేలు చెల్లించాలని అంగాన్ వాడి యూనియన్ జిల్లా కోశాధికారి జి.పద్మ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న సమ్మె 23వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులు 23 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సరైంది కాదన్నారు. కనీస వేతనం పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధమైన సౌకర్యాలు ఏవి రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మన పక్కనే ఉన్న తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలలో అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో అంగన్వాడి ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేసి కర్ణాటక రాష్ట్రంలో సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుయేట్ చెల్లిస్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేసి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్ల కొరకు సమ్మె సందర్భంగా అయినా ప్రభుత్వం యూనియన్ నాయకత్వంతో అంగన్వాడి ఉద్యోగుల సమ్మె డిమాండ్ల పరిష్కారం కోసం చర్చలు జరిపాలని కోరారు. చట్టం ప్రకారంగా సమ్మెకు వెళ్తున్న అంగన్వాడి ఉద్యోగుల పైన రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు కక్ష సాధింపు చర్యలకు పోవడం,నిర్బంధాలు విధిం చడం సరైన విధానం కాదని హెచ్చరించారు.అక్టో బర్ 4తేదీన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి అంగన్ వాడి ఉద్యోగులు అధిక సంఖ్యలో విజయ వంతం చేయాలని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమం లో అంగన్ వాడి ఉద్యోగులు అనిత,మాదవి, వసంత,వీణ, జ్యోతి, శ్యామల, స్వప్న, కనకలక్ష్మి, కవిత, భాగ్య పాల్గొన్నారు.

కేంద్ర సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రాను భర్తరఫ్ చేయాలి

- ప్రజా సంఘాల నేతల డిమాండ్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఐదుగురి ప్రాణాలు పొట్టన పెట్టుకున్న ఆశిష్ మిత్రాను కఠినంగా శిక్షించి, ఈ ఘటనకు కారణమైన కేంద్ర సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రాను కేంద్ర మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని రైతు, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అక్టోబర్ మూడో తేదీన బ్లాక్ డే నిర్వహించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం రైతు, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిద్దిపేట కొత్త బస్టాండ్ వద్ద కేంద్రం దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శులు మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని లకీంపూర్ కేరిలో శాంతియుతంగా రైతులు చేస్తున్న నిరసన కార్యక్రమంపై కేంద్రమంత్రి అజయ్ కుమార్ మిశ్రా తన కుమారుడు ఆశిష్ మిశ్రా కాన్వాయ్‌ని రైతులపైకి ఉద్దేశపూర్వకంగా దూసుకెళ్లి దాడి చేయడంతో నలుగురు రైతులు, ఒక జర్నలిస్టు అక్కడికక్కడే మరణించడంతో పాటు అనేక మందికి గాయాలు కావడం జరిగిందన్నారు. ఈ దాడికి పాల్పడిన కేంద్ర మంత్రిని మంత్రి మండలి నుంచి వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయడంతో మోడీ ప్రభుత్వం దిగివచ్చి రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేస్తామని ప్రకటించి రాతపూర్వక హామీ ఇచ్చినప్పటికీ నేటికీ ఆ హామీలు అమలు కాలేదని విమర్శించారు. ఘటనకు పాల్పడిన మంత్రిని భర్తరఫ్ చేయకుండా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్, హైదరాబాద్ జిల్లా కమిటీ సభ్యురాలు జాలిగపు శిరీష, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, ప్రజా సంఘాల నాయకులు మూడోజు కనుక చారి, మామిడాల కనకయ్య, సంతోష్, దయానంద్, అభి, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్సిడ్ వేతనం రూ.18 వేలు చెల్లించాలి



నవతెలంగాణ-తొగుట

కరోన కాలంలో ఆశాలు కీలక పాత్ర పోషించారని సీఐటీయూ జిల్లా కోశాధి కారి జి.భాస్కర్ అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వద్ద ఆశాలు చేస్తున్న సమ్మె 9వ రోజుకు చేరుకున్న సందర్భంగా వారికి మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లకు పని భారం విపరీతంగా పెరిగిందన్నారు. పరితోషకాలు లేని అనేక పనులను ప్రభుత్వం ఆశాలతో చేయిస్తుందన్నారు. ఇంత పని చేస్తున్న రూ.9750 పారితోషికం చెల్లిస్తుందన్నారు. పెరుగుతున్న ధరల కనుగుంగా ఆశాలకు రూ.18 వేలకు పెంచి ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలన్నారు. పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత తోపాటు,హెల్త్ కార్డులు అందించాలని కోరారు. ప్రమాద బీమా రూ.5 లక్షలు,రిటర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రసూతి సెలవులపై సర్క్యులర్ జారీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆశాలు ప్రావీన, లక్ష్మీ,శ్వేతా, బాల్ లక్ష్మీ జ్యోతి, నవీన, స్వరూప, కవిత, కవిత, నసీమ, స్వరూప, లావణ్య, సజీదా, కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.

బస్సు కోసం విద్యార్థుల రాస్తారోకో



నవతెలంగాణ-రాయపోల్

విద్యార్థులు కళాశాలకు వెళ్లడానికి సరైన బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని సమయానుకూలంగా బస్సు సౌకర్యం కల్పించాలని రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. మంగళవారం రాయపోల్ మండలం వడ్డేపల్లి గుర్రాలసోప వద్ద తమ గ్రామాల నుంచి బస్సు రావడం లేదని విద్యార్థులు ధర్నా నిర్వహించారు. విద్యార్థుల ధర్నాకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో వివిధ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు బస్సు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని గతంలో వచ్చే చేగుంట బస్సు గొల్లపల్లి, సయ్యద్ నగర్, రామారం గ్రామాల నుంచి రాకపోవడంతో విద్యార్థులు కళాశాలకు వెళ్లడానికి ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు కిలోమీటర్ల దూరం బస్ కోసం నడవాల్సి వస్తుందన్నారు. మరి కొంతమంది విద్యార్థులు సరైన బస్సు సౌకర్యం లేక చదువు మానేస్తున్నారని, గతంలోనే పలుమార్లు విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. ఆర్టీసీ అధికారులకు దృష్టికి తీసుకెళ్లినగాని సమస్య పరిష్కారం కావడం లేదని విద్యార్థుల కోసం, విద్య కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి మెరుగైన విద్య అందిస్తున్నామని గొప్పలు చెప్పుకునే కేసిఆర్ ప్రభుత్వం కనీసం విద్యార్థులు కళాశాలకు వెళ్లడానికి బస్సు సౌకర్యం కల్పించకపోవడం సిగ్గుచేటన్నారు. వెంటనే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

9వ రోజు కళ్లకు గంతలు కట్టుకొని ఆశా వర్కర్ల నిరసన




నవతెలంగాణ-మిరుదొడ్డి

ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని సీఐటీయూ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ అన్నారు. మిరుదొడ్డి మండలంలో ఆశాలు చేస్తున్న సమ్మె 9వ రోజు కు చేరుకున్న సందర్భంగా కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్ వాడి యూనియన్ జిల్ల కోశాధికారి జి.పద్మా మద్దతు తెలిపి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపితంగా గత 9రోజులుగా ఆశాలు, తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమ్మె చేస్తున్నారని తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశ వర్కర్ల, అంగన్ వాడి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆషా వర్కర్లకు పిక్సిడ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్బంధాన్ని విరమించుకుని సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజయ్య ఆశా వర్కర్లు భాలమని, కవిత, మాలతి, విజయ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- దుబ్బాక

తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దుబ్బాక పురపాలిక కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తిమ్మాపూర్, రామక్కపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన ఆశాలు చేస్తున్న సమ్మె మంగళవారంతో తొమ్మిది రోజులకు చేరింది. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లాధ్యక్షురాలు మంజుల మాట్లాడారు. చాలీచాలని వేతనాలతో ఆశాల బతుకులు కడు దుర్భరంగా ఉన్నాయని, పెరుగుతున్న ధరలకు అనుకూలంగా తమ వేతనాల్లేక కుటుంబాల్ని పోషించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం చెప్పిన పనులన్నీ చేస్తున్నా తమ సమస్యల్ని పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. తమకు ఫిక్సుడు వేతనం గా రూ.18 వేలు, పిఎఫ్,ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్ వంటి సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.తమపై నిర్బంధాల్ని మాని తమ సమస్యల పరిష్కారం పట్ల దృష్టి పెట్టాలని, లేనియెడల సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూ దుబ్బాక పట్టణ కన్వీనర్ కొంపల్లి భాస్కర్, ఆశాలు భాగ్యలక్ష్మి శ్యామల,మంజుల,శారద,అనిత, బాబాయి,చంద్రకళ, వసుంధర, పలువురు పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి పోషణ అభినయ్ ఎంతో కీలకం

- పోషన్ అభినయ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్



నవతెలంగాణ-మిరుదొడ్డి : ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి పోషణ అభినయ్ ఎంతో కీలకమని పోషన్ అభినయ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జాతీయస్థాయిలో పోషన్ అభినయ్ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పోషణ అభినయ సిద్ధాంతని ఉద్యోగ గుర్తించి వారికి రెగ్యులర్ చేయాలన్నారు. ప్రభుత్వం వారిని రెగ్యులర్ ఉద్యోగాలుగా గుర్తించి వారికి ఉద్యోగ భద్రత కనీస సౌకర్యాలు పీఎఫ్ ఈఎస్ఐ వంటివి సౌకర్యాలు కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పోసిషన్ అభినయ సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి




నవతెలంగాణ-పాపన్నపేట

అభివృద్ధి కేవలం సీఎం కేసీఆర్ వల్లనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి వెల్లడించారు, మంగళవారం ఆమె పాపన్నపేట మండల పరిధిలోని బాచారం గ్రామంలో నూతనంగా నిర్మించిన 48 డబుల్ రూములను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల కాలంలో ఏమాత్రం అభివృద్ధి జరగలేదని వెల్లడించారు. అప్పట్లో రాష్ట్ర ప్రజలు ఎక్కడలేని కరెంట్ కష్టాలు ఎదుర్కొన్నారని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ గొల్ల కురుమలకు గొర్ల పంపకం, దళితులకు దళిత బంధు రైతులకు రైతుబంధు, రైతు బీమా తదితర రకరకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. మెదక్‌లో ఈ నెల 5వ తేదీన మెడికల్ కాలేజ్‌కు భూమి పూజ నిర్వహించనునట్లు ఎమ్మెల్యే వెల్లడించారు, ఘనాపూర్ ఆనకట్ట ఎత్తు పెంచడంతోపాటు ఎఫ్ఎన్, ఎంఎన్ కెనాల్లా అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించిన విషయం ఎమ్మెల్యే గుర్తు చేశారు. అలాగే హైదరాబాద్‌కు తరలించే సింగూర్ నీటిని కేవలం సింగూర్‌కు కేటాయించే విధంగా సీఎం కేసీఆర్ కేసీఆర్ జీవో జారీ చేసిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

కాంగ్రెస్‌వి అమలు కాని హామీలు

రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ఆరు హామీలు అమలు చేస్తామని కాంగ్రెస్ పెద్దలు చెబుతున్నారని కోట్లాది రూపాయల వ్యయంకు సంబంధించిన హామీలని, అవి ఏమాత్రం సాధ్యం కానివని ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర బడ్జెట్ కన్నా ఎక్కువ నిధులు అవసరమయ్యే హామీలు ఎలా సాధ్యమవుతాయని ఆమె ప్రశ్నించారు, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని ఆమె కోరారు. అంతకుముందు పాపన్నపేటలో రైతులకు అవసరమయ్యే పరికరాలను అద్దెకిచ్చే కేంద్రాన్ని ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఏడుపాయల చైర్మన్ బాల గౌడ్, మార్కెట్ కమిటీ చర్మన్ వెంకట్ రెడ్డి, గడిలా శ్రీనివాస్ రెడ్డి, పాపన్నపేట మిన్పూర్ కుర్తివాడ, బాచారం గ్రామాల సర్పంచులు గురుమూర్తి గౌడ్ లింగారెడ్డి, స్రవంతి శ్రీనివాస్, వెంకట్ రాములు మాజీ ఎంపీపీ పవిత్ర దుర్గయ్య, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుమ్మరి జగన్, మలేశం, దుర్గయ్య, సీనియర్ నాయకుడు చంద్రం బాబాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పసి పిల్లాడిని వికలాంగుడిగా కాకుండా కాపాడిన అత్యాధునిక వైద్యం

- వివరాలు వెల్లడించిన డాక్టర్ మనీశ్‌కుమార్ జైన్



నవతెలంగాణ-సిద్దిపేట

సైకిల్ పై నుంచి కింద పడి బాలుడు తీవ్రంగా గాయపడి చేయి విరిగిపోవడంతో పాటు, నరాలు తెగిపోయి, చేతికి రక్తప్రసరణ ఆగిపోయింది. పల్స్ లేకపోవడంతో ఇక చేతిని తొలగించడం ఖాయం అనుకున్న సందర్భంలో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి వికలాంగుడిగా కాకుండా కాపాడినట్లు వాస్క్యులర్ మైక్రో సర్జన్ డాక్టర్ మనీశ్‌కుమార్ జైన్ తెలిపారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా చిన్నగుండవెల్లి గ్రామానికి చెందిన ఉడుత రామ్‌చరణ్ స్థానికంగా ప్రభుత్వ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నాడని, సైకిల్ పై నుంచి కిందపడడంతో చేతికి తీవ్ర గాయాలు కావడంతో పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారని తెలిపారు. పరీక్షించిన వైద్యుడు బాలుడి ఎడవ చేతి విరగడంతో పాటు, నరాలు దెబ్బతిన్నట్లు గుర్తించి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు రిఫర్ చేశారని తెలిపారు. బాలుడిని అతడి కుటుంబ సభ్యులు సికింద్రాబాద్ యశోధ ఆసుపత్రికి తరలించగా, తనతో పాటు ఆర్థోపెడిక్ విభాగ డాక్టర్ పూర్ణచందర్ తేజస్వీ, వైద్య బృందం సుమారు రెండు గంటలకు పైగా రిడక్షన్ కేవైర్ పిక్సేషన్, బ్రేక్ ఎ లాటరీ రిపేర్ పద్దతుల ద్వారా అత్యాధునిక, అరుదైన శస్త్ర చికిత్సలు నిర్వహించి బాలుడి చేతిని మాములు స్థితికి తీసుకవచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆసుపత్రి ప్రతినిధులు రాజిరెడ్డి, నరేందర్, స్థానిక వైద్యుడు సముద్రాల శ్రీనివాస్, చికిత్స పొందిన బాలుడు, అతడి తండ్రి పాల్గొన్నారు.

విష జ్వరంతో బాలిక మృతి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

విషజ్వరంతో బాలిక ప్రతీక (6)మృతి చెందిన సంఘటన హుస్నాబాద్ మండలంలోని పందిళ్ల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామానికి చెందిన పూదరి సతీష్ స్రవంతిల కూతురు 4 రోజులుగా జ్వరంతో బాధపడుతుంది. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకోవడంతో జ్వరం నుంచి కోలుకుంది. సోమవారం వేములవాడ రాజన్న మొక్కులు తీసుకునేందుకు తీర్థ యాత్రలకు వెళ్లారు. దైవ దర్శనం చేసుకునేందుకు నీటి గుండంలో స్నానం చేస్తుండగా ప్రతీకకు జ్వరం తీవ్రత పెరిగింది. దీంతో ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందింది.

తునికి బొల్లారంలో సబ్ స్టేషన్ ప్రారంభం



నవతెలంగాణ-ములుగు

మండల పరిధిలోని 33/11 కేవీ విద్యుత్తు సబ్ స్టేషన్‌ను ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ప్రారంభించారు. ఎఫ్ డి సి చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి ఏం సి చైర్మన్ జాంగిర్ ఎంపీపీ లావణ్య అంజన్ గౌడ్ యూత్ వింగ్ అధ్యక్షులు జుబేర్ పాషా ఏం సి వైస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్ వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి సర్పంచ్ పావని జగదీశ్వర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. మండలంలో విద్యుత్ కొరత లేకుండా విద్యుత్ అందించాలని వారు అన్నారు

రెవిన్యూ డివిజన్ సాధించే వరకు ఉద్యమానికి అండగా ఉంటాం

- టెంట్ హౌస్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబు



నవతెలంగాణ-చేర్యాల


చేర్యాల రెవిన్యూ డివిజన్ సాధించే వరకు జేఏసీ చేస్తున్న ఉద్యమానికి అండగా ఉంటా మని టెంట్ హౌస్ అసోసియే షన్ గౌరవ అధ్యక్షుడు రంగు అయిలయ్య గౌడ్, అధ్యక్షుడుఎండి. బాబు అన్నారు. రెవెన్యూ డివిజన్ సాధన కోసం జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షలు మంగళవారం 23వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి మండలాల టెంట్ హౌస్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు కూర్చున్నారు. వారికి జేఏసీ చైర్మన్ రామగల్ల పరమేశ్వర్, కో చైర్మన్ పూర్మ ఆగం రెడ్డి కండువాలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో రాష్ట్రం సాధించేవరకు పోరాటం చేశామని, నేడు డివిజన్ సాధన కోసం జరిగే పోరాటంలో ముందుంటామని తెలిపారు. దీక్షల్లో టెంట్ హౌస్ ఓనర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి కనకయ్య, సహాయ కార్యదర్శి బుట్టి శ్రీనివాస్, కోశాధికారి రాగి నిరంజన్ చారి, కార్యవర్గ సభ్యులు తుమ్మలపల్లి అంజయ్య, గాజుల సత్యం, ఎల్.వెంకటేష్, గజ్జి కనకయ్య, గడిపే ప్రభాకర్, బొప్పానపల్లి మల్లేశం, ఏంటే నరేష్, గుడ్ల నర్సింహులు, పల్లెల కొండయ్య, పి.భిక్షపతి, ఏ. కిషన్, ఎండి రఫీక్ ,వనం బలరాం, బస్వరాజు శ్రీకర్, చిట్యాల శ్రీనివాస్ గౌడ్, డీ. నర్సింహులు, ఎల్. బాబు, తదితరులు కూర్చోగా వివిధ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు.

కేజీబీవీ భవనం పై అంతస్తు నుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్యాయత్నం




నవతెలంగాణ-మిరుదొడ్డి : కస్తూర్బా బాలికల విద్యాలయం భవనం పై అంతస్తు నుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. పాఠశాల ప్రత్యేక అధికారి తెలిపిన వివరాల ప్రకారం.. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న రక్షిత గత కొంతకాలంగా మానసిక స్థితి సరిగ్గా లేక ఇబ్బంది పడుతోంది. ఈ నేపథ్యంలో ఇటీవల రేషన్ కార్డు ఈకేవైసీ నిమిత్తం ఇంటికి వెళ్లి రెండు రోజుల క్రితం పాఠశాలకు తిరిగి వచ్చింది. మంగళవారం తరగతి నిర్వహణ సమయంలో వ్యక్తిగత అవసరాల నిమిత్తం హాస్టల్‌కు వచ్చింది. వసతి గృహంలో ఎవరూ లేని సమయంలో పై అంతస్తుకు వెళ్లి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఇది గమనించిన సిబ్బంది ఆ విద్యార్థినిని చికిత్స నిమిత్తం 108లో సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విద్యార్థిని తల్లిదండ్రులకు చరవాణి ద్వారా సమాచారం అందించామన్నారు.

మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డిలో మున్సిపల్ అధికారులతో మంజీరా నీటి సరఫరాపై ఎమ్మెల్యే జగ్గారెడ్డి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అమృత 2.0 ఫండ్స్ నుంచి పట్టణానికి విడుదలైన రూ44 కోట్ల వినియోగంపై చర్చించారు. పట్టణంలో కూలిపోయిన ఇండ్లకు గృహలక్ష్మి పథకం కింద రూ.3 లక్షలు ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. పట్టణంలో శుభ్రమైన నీటిని సరఫరా చేయాలని అధికారులకు ఎమ్మెల్యే జగ్గారెడ్డి సూచించారు. దూరదృష్టితో కట్టించిన ఫిల్టర్ బెడ్‌ల ఉపయోగం సరిగ్గా లేదన్నారు. అమృత 2.0 నిధులు ఫిల్టర్ బెడ్ పైప్ లైన్స్ కోసం ఉపయోగించాలన్నారు. సంగారెడ్డి చౌరస్తా, తాళ్లపల్లి, కొతలాపూర్ రోడ్స్ లెఫ్ట్, రైట్ పైప్ లైన్ డిస్ట్రిబ్యూషన్ కోసం ఉపయోగించాలి అని అన్నారు.ఆదర్శ నగర్ కాలనీ చుట్టూ పక్కల ఏరియా అంత కూడ త్రాగు నీరు సప్లై పూర్తిగా చేయాలి.బృందావనం కాలనీ, ప్రగతి నగర్ కాలనీ,మధుర కాలనీ లో కూడ నీటి సప్లై, పైప్ లైన్ పూర్తిగా వచ్చేలా చూసుకోవాలి అధికారులకు చెప్పారు. సంగారెడ్డి పట్టణంలోని ప్రతిబస్తీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీటి సమస్య ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బంది కలవకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్మల జగ్గారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుజాత, డిఈ. ఇంతియాజ్, కూన సంతోష్, వెంకట్ రాజు, కూన అంజి, తాహెర్ పాషా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎలుకల మందు తాగి బాలిక మృతి



నవతెలంగాణ-వెల్దుర్తి

తల్లి మందలించడంతో ఎలుకల మందు తాగి బాలిక మృతి చెందిన సంఘటన మండల పరిధిలో రామాయపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. రామాయంపల్లి గ్రామానికి చెందిన రావర్తి మేఘమాల 16 సంవత్సరాలు కరోనా వచ్చిన తర్వాత చదువు మానేసి ఇంటి దగ్గరే ఉంటుందని తెలిపారు. గత సంవత్సరం ఇంటిలోని డబ్బులు తీసుకొని ఖర్చు పెట్టుకున్నందున తల్లి మందలించినందున ఇంట్లోని ఎలుకల మందు తాగగా మెదక్ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. దీంతో ఆరోగ్యవం తురాలుగా ఉంది. సెప్టెంబర్ నెలలో ఇంటిలో పెట్టిన డబ్బులు కనిపించకపోతే తిరిగి బిడ్డ అయిన మేఘమాలను ఆరా తీయగా తల్లితో కొట్లాట పెట్టుకుందన్నారు. అనంతరం రోజువారీలాగే తల్లి పొలం పనులకు వెళ్లిన తర్వాత మేఘమాల మరల ఎలుకల మందు సేవించి సాయంత్రం పనులు ముగించుకొని ఇంటికి వచ్చిన తల్లికి కూతురు వాంతులు చేసుకోవడం గమనించింది. వెంటనే ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. తల్లి ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ వసురం నాయక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



నవతెలంగాణ 6

సమగ్ర తెలుగు దినపత్రిక

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 04 అక్టోబరు 2023 | www.navatelangana.com



ఆడపిల్లంటే అదృష్టమనే భరోసానిచ్చింది..బీఆర్ఎస్

- గృహలక్ష్మి మంజూరీ పత్రాల పంపిణీలో ఎమ్మెల్యే రసమయి
- మొదటి విడతగా 458 మందికి మంజూరీ పత్రాల పంపిణీ
- 50 ఎండ్ల పరిపాలనలో కాంగ్రెస్ ఏమిచ్చిందో ప్రజలు అడగాలని ఆగ్రహం

నవతెలంగాణ-బెజ్జంకి

కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ఆడపిల్ల పుడితే ప్రజలు ఆరిష్టమని భావించిన రోజుల నుంచి నేడు ఆడపిల్ల పుడితే అదృష్టమనే భరోసానిచ్చింది. తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ ప్రభుత్వమని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ అవరణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ లబ్ధిదారులకు గృహలక్ష్మి మంజూరీ పత్రాలను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి మాట్లాడారు. మండలంలో సుమారు 2600 మంది గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు సమర్పించారని..మొదటి విడతగా 458 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి మంజూరీ పత్రాలను తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. మహిళలకు సముచిత స్థానం కల్పించాలనే గొప్ప సంకల్పంతో గృహలక్ష్మి పథకాన్ని మహిళల పేరిటనే అందజేయడానికి సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారన్నారు. గడపగడపకు కాంగ్రెస్ అనే నినాదంతో ఈ రోజు కాంగ్రెసోళ్లు వస్తున్నారని గత 50 ఎండ్ల పరిపాలనలో కాంగ్రెస్ ఏమిచ్చిందో ప్రజలు అడగాలని సూచించారు. ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేసి ఇంటింటా అందజేసిన ఘనత సీఎం కేసీఆర్ దేనని.. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నుకోవాలని కోరారు. ఎంపీపీ నిర్మల, జెడ్పీటీసీ కవిత, ఏఎంసీ చైర్మన్ చంద్రకళ, సర్పంచ్ మంజుల, ఎంపీటీసీ శారధ, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మండల బీఆర్ఎస్ నాయకులు, అయా గ్రామాల లబ్ధిదారులు హజరయ్యారు.



బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ సర్పంచ్



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

అక్బర్ పేట-భూంపల్లి మండలం రామేశ్వరంపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ పల్లె సుగుణ సుదర్శనం 15 మంది బీజేపీ పార్టీ కార్యకర్తలతో కలిసి రాజీనామా చేశారు. మంగళవారం మెదక్ ఎంపీ, దుబ్బాక అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి స్వగృహంలో ఆయన సమక్షంలోనే బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి మెదక్ ఎంపీ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె సుగుణ మాట్లాడుతూ 2020 ఉపఎన్నికల్లో రఘునందన్ రావు మాటలు నమ్మి మోసపోయామని, దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ పార్టీ, కొత్త ప్రభాకర్ రెడ్డితోనే సాధ్యమని నమ్మి పార్టీలో చేరినట్లు స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు జీడి పల్లి రవి, ఎంపీటీసీ చంద్ర సాగర్, పీఏసీఎస్ ఛైర్మెన్ షేర్ల కైలాసం,బీఆర్ఎస్ నాయకులు టేకుపల్లి మల్లారెడ్డి, చింతల కృష్ణ తదితరులు ఉన్నారు

గొర్రెల కాపరుల సహకార సంఘం చైర్మన్‌కు అభినందనలు



నవతెలంగాణ-రాయపోల్

గొర్రెల కాపరుల సహకార సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా చైర్మన్‌గా మరోసారి నియమితు లైన పోచబోయిన శ్రీహరి యాదవ్‌ను ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజా సేవకురాలు సుల్తాన ఉమర్ సన్మానించారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో పోచబోయిన శ్రీధర్ యాదవ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల కాపరుల సహకార సంఘం చైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీహరి యాదవ్ సెప్టెంబర్ లో 27న తన పదవి కాలం ముగిసిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం తిరిగి గొర్రెల కాపరుల సహకార సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులుగా పోచబోయిన శ్రీహరి యాదవ్‌ను 2024 సెప్టెంబర్ వరకు మరో ఏడాది పదవీకాలం పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్టరాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

20 శాతం తాత్కాలిక భృతిని ప్రకటించాలి



నవతెలంగాణ-నంగునూరు

కనీసం 20శాతం ఐ.ఆర్ ప్రకటించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి ఎస్. కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఐ.ఆర్ 20 శాతం పెంచాలని యుఎస్పీసీ ఆధ్వర్యంలో నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. యు.యస్.పీ.సీని ఆహ్వానిస్తుందన్నారు. 5 శాతం ఐఆర్ అనేది చాలా అన్యాయమని, ఉద్యోగ, ఉపాధ్యాయులను వంచించడమే అవుతుందన్నారు. ఎంతో కాలంగా పీ.ఆర్.సీ కోసం ఎదురు చూస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఉత్తర్వులు తీవ్ర నిరాశకు గురిచేశాయన్నారు. రావాల్సిన మూడు డీఏలు బాకీ ఉండగా, గత పీఆర్సీ బకాయిలు 15 విడతలు ఇవ్వాల్సి ఉందన్నారు. వేలాది బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, ఈ పరిస్థితిలో 5 శాతం ఐఆర్ ప్రకటించడం ఆమోదించేదిగా లేదన్నారు. ప్రభుత్వం వెంటనే నిర్ణయాన్ని మార్చుకొని కనీసం 20శాతం ఐ ఆర్ ఇవ్వాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుఎస్పీసి నాయకులు సత్యనారాయణ, మనీష్ కుమార్, శ్రీనివాస్, నరేందర్, రాజ్ కుమార్, శ్రీకాంత్, మన్ మోహన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, లలిత పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటిఐలో 75 శాతం ఉత్తీర్ణత

ధ్రువపత్రాలు అందజేత



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో 2021- 23 విద్యాసంవత్సరంలో 75 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ డి.వెంకటరమణ తెలిపారు. ఫిట్టర్, ఎలక్ట్రీషన్ ట్రేడుల్లో శిక్షణ పూర్తి చేసుకుని ఉత్తీర్ణులైన విద్యార్థులకు ధ్రువపత్రాలను అందజేశామన్నారు.మంగళవారం కళాశాలలో నిర్వహించిన "కాన్వోకేషన్ సెర్మొని" (స్నాతకోత్సవ సభ) కు మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఎంఈఓ ప్రభుదాస్, ప్రిన్సిపల్ వెంకటరమణ చేతుల మీదుగా ధ్రువపత్రాలను ప్రధానం చేశారు. సూపరింటెండెంట్ మధుసూధన్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఏ రైతు అధైర్య పడవద్దు

ప్రతి రైతుకు రుణ మాఫీ వర్తిస్తుంది



నవతెలంగాణ-చేర్యాల

ఏ రైతు అధైర్య పడవద్దని, ప్రతి రైతుకు రుణమాఫీ వర్తిస్తుందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిద్దిపేట జిల్లా రిలేషియన్షిప్ మేనేజర్ ఎస్. సంతోష్ చంద్ర తెలిపారు. చేర్యాల మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 2018 లోపు వ్యవసాయ ఋణాలు రూ.1లక్ష తీసుకున్న ప్రతి రైతుకు రైతు రుణ మాఫీ వర్తిస్తుందని అన్నారు.కొంత మంది రైతుల మొండి బాకీలు ఉండడం వలన వారికి రుణ మాఫీ కాలేదని, వాటిని పరిశీలించి కొత్త ఖాతా ఇవ్వడం జరిగిందని త్వరలోనే వారికి కూడా రూ.1లక్ష ఋణ మాఫీ వర్తిస్తుందని. పేర్కొన్నారు. ఋణాలు తీసుకున్న వారు సకాలంలో చెల్లింపులు చేయడం వల్ల వారి సిబిల్ స్కో ర్ మెరుగు పడుతుందని, తద్వారా రుణాలను సులభంగా పొంద వచ్చని తెలిపారు.సమావేశంలో బ్యాంక్ మేనేజర్ బీ. శ్రీలత పాల్గొన్నారు.

మంత్రి సత్యవతి రాథోడ్ రాకను అడ్డుకుంటాం

- సర్పంచ్ బానోత్ సంతోష్ నాయక్



నవతెలంగాణ-అక్కన్నపేట

తెలంగాణ రాష్ట్ర గిరిజన అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అక్కన్నపేటలో బుధవారం పర్యటించనున్నారు. ఈ తరుణంలో ఆమె పర్యటనను అడ్డుకుంటామని కపూర్ నాయక్ గ్రామ సర్పంచ్ బానోత్ సంతోష్ నాయక్ మంగళవారం తెలిపారు. బీఆర్ఎస్‌కు చెందిన నేతలు, ప్రజా ప్రతినిధులు ప్రచార ఆర్భాటాలకు ఇచ్చే ప్రాదాన్యతా, ప్రజా సమస్యల పరిష్కారానికి చూపడంలేదన్నారు. ఒకవైపు గౌరవెల్లి భూనిర్వాసితుల సమస్య ఎక్కడి వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంటే, మరోవైపు మండలంలోని నందారం, కపూర్ నాయక్ తండా గ్రామాల పరిధిలో సుమారు 932 ఎకరాల వ్యవసాయ భూములను ధరణి పోర్టల్‌లో నిషేధిత జాబితాలో చేర్చి, ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నారని దుయ్యబట్టారు.

పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేసిన మెదక్ ఎంపీ



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట్ భూంపల్లి మండలం రామేశ్వరం పల్లి గ్రామంలో మెదక్ ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి మంగళవారం పర్యటించారు. అనంతరం గ్రామంలో పలు కుల సంఘాల భవనాల శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొని చర్చిల ప్రహరి గోడ నిర్మాణానికి రూ.5 లక్షలు, సిసి రోడ్, డ్రైనేజీ పనులకు రూ.25 లక్షల ప్రొసిడింగ్ కాపీలను అందజేసి కొబ్బరికాయ కొట్టిన పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు జీడి పల్లి రవి, పీఏసీఎస్ ఛైర్మెన్ షేర్ల కైలాసం, బీఆర్ఎస్ నాయకులు టేకుపల్లి మల్లారెడ్డి, చింతల కృష్ణ తదితరులు ఉన్నారు

కాన్గల్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-తొగుట

ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఉచిత వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని కాన్గల్ గ్రామంలోని ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో మల్లారెడ్డి మెడికల్ కాలేజ్, నారాయణ హృదయాలయ హాస్పిటల్ నుంచి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని రకాల వైద్య సమస్యలు ఉన్నవారు అందరూ గ్రామంలో ప్రతి ఒక్కరు సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశానుసారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రేమాల చంద్రారెడ్డి, ఉప సర్పంచ్ మాదారం మల్లయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ చింతమడక శ్రీధర్, కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, చింతమడక రవి,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్ట పరిరక్షణకు అన్ని పార్టీలు హామీ ఇవ్వాలి

డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవ తెలంగాణ-రాయపోల్

జాతీయ గ్రామీణ ఉపాధి హమి చట్ట పరిరక్షణకు అన్ని రాజకీయ పార్టీలు వచ్చే ఎన్నికల మ్యానిపెస్ట్ లలో హామీ ఇవ్వాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. రెండు రోజుల పాటు జరుగుతున్న నరెగా సంఘర్ష్ మోర్చా జాతీయ మొదటి మహసభలు మంగళవారం డిల్లీ రాజారామ్ మోహన్ రాయ్ హాల్‌లో ప్రారంభమైంది. ఈ మహాసభలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హమి చట్టాన్ని ఎత్తివేతకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు దాసరి ఎగొండ స్వామి, పులి కల్పన, చుంచు రాజేందర్, డిబిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు దుబాషి సంజీవ్, డిబిఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, వివిధ రాష్ట్రాలకు చెందిన ఉపాధి హమి కూలీలు,వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ బందు లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-తొగుట

మల్లన్నసాగర్ ముంపు గ్రామం పల్లెపహాడ్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు బిసి బంధు చెక్కులను పంపిణీ చేశారు. మంగళవారం ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామానికి చెందిన బీసీ బందు లబ్దిదారులకు ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి ఆదేశానుసారం చెక్కులు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నందియా, నాగరాజు,నరేష్ యాదవ్, డీలర్ పోతుల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీని కలిసిన మజీద్ కమిటీ సభ్యులు



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డుకు చెందిన జామా మజీద్ కమిటీ సభ్యులు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని మర్యాదపూర్వక కలుసుకున్నారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి అల్తాఫ్ మాట్లాడుతూ, లచ్చపేటలోని ముస్లిం ఖబరస్థాన్‌కి, ఈద్గా ప్రహరి గోడ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయమని కోరామన్నారు. ఎంపీ వెంటనే స్పందించి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని మాట ఇచ్చినట్లుగా అల్తాఫ్ చెప్పారు.మజీద్ కమిటీ తరఫున ఎంపీ ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సలీం, ఇస్మాయిల్, షాదుల్ కరీం,ఖరీమ్, కుత్బుద్దిన్, జహీర్, అన్వర్ పలువురున్నారు.

కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ



నవతెలంగాణ-మర్కుక్

కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి తండ్రి ర్యాకం ముత్యాలు (68) అనారోగ్యంతో మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో ఇటీవల మృతిచెందాడు. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి పరామర్శించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట చేబర్తి సర్పంచ్ ఎర్రబాగు ఆశోక్ తదితరులున్నారు.

కేసీఆర్‌కు గజ్వేల్లో ఏకగ్రీవాల వెల్లువ



నవ తెలంగాణ- గజ్వేల్

వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు భారీ మెజారిటీ ఇచ్చి గెలిపించుకుంటామని తెలుపుతూ పలు కుల, వ్యాపార, వాణిజ్య సంఘాలు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. మంగళవారం గజ్వేల్‌లో పర్యటించిన ఆర్థిక ఆరోగ్య మంత్రి హరీశ్‌రావుకు తీర్మానాల్ని అందజేశారు. గజ్వేల్ మండల కుమ్మరి సంఘం, గజ్వేల్ నియోజకవర్గ రైస్ మిల్లర్లు, గజ్వేల్ పట్టణ పద్మశాలి సమాజం, గజ్వేల్ వైశ్య సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేసిన కాపీలను మంత్రికి అందించారు. కేసీఆర్ గజ్వేల్ నుండి పోటీ చేసిన సీఎం అవ్వడం వల్లనే గజ్వేల్ వూహించని విధంగా అభివృద్ధి సాధించిందని, గజ్వేల్ పేరు చెబితేనే అన్ని ప్రాంతాలలో గౌరవం పెంచే విధంగా కేసీఆర్ పనిచేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా వివిధ రాష్ట్రాలు,దేశాల నుండి సైతం అధికారులు,ప్రజాప్రతినిధులు,ప్రజలు వచ్చి గజ్వేల్ అభివృద్ధిపై అధ్యయనం చేసే స్థాయిలో అభివృద్ధి చెందిందని అన్నారు. గజ్వేల్ గడ్డమీద కేసిఆర్ కు తప్ప మరొకరికి స్థానం లేదని అన్నారు. గజ్వేల్ నుండి మరోసారి కేసిఆర్ ప్రాతినిధ్యం వహిస్తేనే ఈ అభివృద్ధి పరంపర కొనసాగుతుందని, లేకుంటే గజ్వేల్ ప్రజలు నష్టపోతారని అన్నారు.

గాంధీనగర్‌లో కాంగ్రెస్ పథకాలపై ప్రచారం



నవ తెలంగాణ- హుస్నాబాద్ రూరల్

మండలంలోని గాంధీ నగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ కార్డ్స్ పథకాలపై మంగళవారం గ్రామ శాఖ అధ్యక్షుడు దానవేని రమేష్ ప్రచారం చేశారు. బీజేపీ, బీఆర్శ్రీస్ తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు మేలు జరుగుతుందన్నారు.

పెద్ద సంఖ్యలో ప్రభుత్వ పథకాలు

జిల్లా ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు కిరణ్ గౌడ్



నవతెలంగాణ-జగదేవపూర్

మండల వ్యాప్తంగా రూ.1.27 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందాయని ఎంపీటీసీ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్ తెలిపారు. జగదేవపూర్ మండల వ్యాప్తంగా 52 కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు మంజూరు కాగా 77 బిసి బంధు చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు బీసీ బంధు అండగా నిలుస్తుందని తెలిపారు. కల్యాణ లక్ష్మి చెక్కుల ద్వారా పేదింటి కుటుంబాల్లో చిరునవ్వులు వెల్లువిరుస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు సానుభూతిపరంగా ఉంటారని ఆశిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని చెప్పడానికి ఇదే నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్‌కు వినతి



నవతెలంగాణ-మద్దూరు:

విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అక్కడే బైటయించి తహసిల్దార్ అనంతరెడ్డికి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పుల్లని వేణు మాట్లాడుతూ పెండింగులో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్ మెంట్స్ ను వెంటనే విడుదల చేయాలని కోరాడు. కార్పొరేట్ విద్యాసంస్థలను పూర్తిగా నిర్మూలించాలన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఇంటర్ విద్యార్థులకు వెంటనే మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న ఎంఈఓ డిఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెల్దీ సాయికిరణ్ రెడ్డి, నాయకులు ఎర్రం అక్షయ్, ఎర్ర సందీప్, ఎలీటం సాత్విక్, పేరం సంజయ్, ఉశ్లేంగల రాకేష్, ఉప్పాల అభిషేక్, ముద్రగోలా అర్షవర్ధన్, ఏలూరి జశ్వంత్, చింతల స్వామి, గణేష్,అనిల్, అభిరామ్, అభిలాష్, శ్రీభీత, అర్చన, అష్మిత, శిరీష, అనుష, నాగమణి పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నదానం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో గల శ్రీ ఎల్లమ్మ దేవాలయం వద్ద పాములపర్తి గ్రామానికి చెందిన సిలివేరి సుజాత- అంబాదాస్ గౌడ్ అధ్వర్యంలో మంగళవారం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సిలివేరి అరుణ్, ఈశ్వర్,సిలివేరి కిష్టాగౌడ్, పోచగౌడ్, శ్రీనివాస్ గౌడ్, జయరాం గౌడ్ , ఎర్ర శ్రీనివాస్ గౌడ్, సత్తగౌడ్, రామగౌడ్, నర్సింలు గౌడ్, స్వామి గౌడ్, సాదుల్లా గౌడ్, వెంకటేష్ గౌడ్ తదితరులున్నారు.

నేడు హుస్నాబాద్‌లో మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన

నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ బుధవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. హుస్నాబాద్ పట్టణంలో తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల , జూనియర్ కాలేజీ ప్రారంభిస్తారు. హుస్నాబాద్ పట్టణంలోని గిరిజన బంజారా భవన్ పనుల పరిశీలిస్తారు. హుస్నాబాద్ మండలంలోని జిల్లెలగడ్డ గ్రామంలో తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల (బాలుర) ప్రారంభోత్సవం, అదనపు తరగతి గదులకు శంకుస్థాపన చేస్తారు. పోతారం (ఎస్) గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంబిస్తారు. అనంతరం అక్కన్నపేట మండల కేంద్రంలో పబ్లిక్ మీటింగ్ లో పాల్గొంటారు..

మంత్రిని కలిసిన పీఏసీఎస్ వైస్ చైర్మన్ నరేష్ గౌడ్



నవతెలంగాణ-ములుగు

ములుగు మండల పర్యటనలు భాగంగా మంగళవారం తునికి బొల్లారంలోని సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో భాగంగా పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్ మంత్రి హరీష్ రావును కలిసి శాలువాతో సన్మానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విజయం కోసం పని చేస్తామని తెలిపారు.

వరి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



నవతెలంగాణ - నిజాంపేట

మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి సతీష్ పలు రైతుల వరి, కంది పంట పొలాలను పరిశీలించారు. దీనిలో భాగంగా వరిలో మొగి పురుగు ఉధృతి అధికంగా ఉన్నందున దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. అదేవిధంగా యూరియా దఫా దఫాలుగా వాడుకోవాలని మోతాదుకి మించి వాడొద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిణి కావేరి రైతులు పాల్గొనడం జరిగింది.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-జగదేవపూర్

మండలం పరిదిలోని చాట్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిక్షపతి, సురేందర్, సురి, సుధాకర్, సుగుణకర్‌లు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం కొండపోచమ్మ ఆలయ చైర్మన్ జంబుల శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రచర్ల నరేశ్, ఎంపిటిసి ల పోరం మండల అధ్యక్షులు కావ్య దర్గయ ఆధ్వర్యంలో మంత్రి హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో లో చేరారు. మంత్రి హరీష్ రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ఖాళీ అవుతుందన్నారు. అభివృద్ధి పనులను చూసే బిఆర్ఎస్‌లోకి వచ్చామని కాంగ్రెస్ నాయకులు మంత్రికి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఆత్మ కమిటి చైర్మన్ రంగారెడ్డి గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.